ఈనాడు
నిర్మల్

మంగళవారం 29 ఆగస్టు 2017 16 పేజీలు



'కడియం'ను కదిలించేనా..!

- సరస్వతి తల్లి కొలువులో సమస్యల తిష్ఠ
- సగం పాఠశాలల్లో మరుగుదొడ్లు, మూత్రశాలలు కరవు
- నేడు నిర్మల్‌కు రానున్న ఉప ముఖ్యమంత్రి

జిల్లాలో పాఠశాలల సంఖ్య:	724
నీటి సదుపాయం లేని పాఠశాలలు:	210
భవనాలు లేని పాఠశాలలు:	13
విద్యుత్ సౌకర్యం లేని పాఠశాలలు:	88
వంట గదులు లేని పాఠశాలలు:	497
మరుగుదొడ్లు లేని పాఠశాలలు:	216



లక్ష్మణచాంద మండలం వడ్యాల జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలోని ఓ తరగతి గదిలో దెబ్బతిన్న బండరాళ్లు

ఈ చిత్రాలు లక్ష్మణచాంద మండలం వడ్యాల్ గ్రామంలోని జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలోని ఓ తరగతి గదిలోనివి. ఆర్ఎంఎస్ఏ నిధులు రూ. 31.31 లక్షలతో ఐదేళ్ల క్రితం అదనపు తరగతి గదులు నిర్మించారు. పనులు జరిగే సమయంలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అప్పుడే పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. అసౌకర్యాలు, అవస్థల మధ్య విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నారు. తరగతి గదుల్లో బండరాళ్లు పగిలిపోయాయి. కిటికీలు దెబ్బతిన్నాయి. గాలివానొస్తే తరగతి గదుల్లో చదువుకునే విద్యార్థులు తడిసిపోతారు. తరగతి గదుల్లో బండరాళ్లు పగిలిపోవడంతో విద్యార్థులకు తగిలి గాయాలపాలవుతున్నారు. ఇలా జిల్లాలోని చాలా పాఠశాలల్లో సమస్యలు ఉన్నాయి.

నిర్మల్, న్యూస్‌టుడే

సరస్వతి తల్లి కొలువుదీరిన జిల్లా నిర్మల్.. కేజీ టు పీజీ విద్యా సదుపాయం ఉన్న ఖిల్లా.. పాఠశాలల్లోనూ ఉపాధ్యాయుల కొరత లేదు. విషయ పరిజ్ఞానం ఉన్న ఉపాధ్యాయులకు కొదవలేదు. బోధన పరంగా ఎలాంటి ఇబ్బందులు లేవు. జిల్లాలోని 724 ప్రభుత్వ పాఠశాలల్లో 75 వేల మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. సమస్యంతా పాఠశాలల్లో మౌలిక వసతుల కొరతే.. నీటి సదుపాయం కల్పించడం లేదు. మరుగుదొడ్లు, మూత్రశాలలు ఉన్నా లేనట్లే.. విద్యుత్ సౌకర్యం లేని పాఠశాలలూ ఉన్నాయి. అసంపూర్తి భవనాలతో చదువులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. మంగళవారం నిర్మల్‌కు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి రానున్న నేపథ్యంలో జిల్లాలో పాఠశాలల పరిస్థితులపై 'న్యూస్‌టుడే' కథనం.

నీటి వనరులు ఉన్నా జిల్లా. మిగితా జిల్లాలతో పోల్చితే భూగర్భజలాలు పైభాగంలో ఉంటాయి. జిల్లాలో 724 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా.. 210 **(మిగతా 7లో)**



ఈ చిత్రం నిర్మల్ మండలం కొత్త ముజ్గి గ్రామం. ఇక్కడ వంట షెడ్డు లేకపోవడంతో చెట్టు కింద మధ్యాహ్నం భోజనం వంట చేస్తున్నారు. వంటచేసే సమయంలో వచ్చే పొగ విద్యార్థులు, ఉపాధ్యాయుల కళ్లల్లోకి వెళ్లడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వంట షెడ్డు నిర్మించాలని ఉన్నతాధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడ లేదంటూ పాఠశాల సిబ్బంది చెబుతున్నారు. నిధులు మంజూరయ్యాయని, పనులు ప్రారంభిస్తారని చెబుతున్నా.. ఆచరణలో వంటషెడ్డు నిర్మాణం పనులు మొదలు కావడం లేదని పేర్కొన్నారు.



నజరానా నిధులు.. నగుబాటు పనులు..!

- హడావిడిగా చేస్తున్నారు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- ఇదీ ఏకగ్రీవ పంచాయతీల్లో అభివృద్ధి తీరు

భైంసా గ్రామీణం, న్యూస్‌టుడే

గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు. పల్లెలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుంది. గ్రామస్వరాజ్యం సాధనలో భాగంగా ప్రభుత్వం ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహక నిధులు కేటాయిస్తోంది. ఏకగ్రీవమయ్యే పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నది. గత ఎన్నికల్లో ఏకగ్రీవమైన పంచాయతీలకు మంజూరు చేసిన నజరానా నిధులతో చేపడుతున్న పనులు నగుబాటు పాలవుతున్నాయి. అభివృద్ధి పనులను హడావిడిగా చేపడుతుండటంతో పర్యవేక్షణ కొరవడి ఇష్టారాజ్యంగా కొనసాగుతున్నాయి. పనుల తీరుపై 'న్యూస్‌టుడే' పరిశీలన కథనం..

జిల్లా వ్యాప్తంగా 240 పంచాయతీల్లో 29 పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. పంచాయతీలు ఏకగ్రీవమైతే ప్రత్యేక నిధులతో అభివృద్ధికి ఆస్కారం ఉంటుందని భావించిన ప్రజలు అధిక గ్రామాల్లో ఏకగ్రీవానికి ప్రాధాన్యత ఇచ్చారు. ఏకగ్రీవ పంచాయతీలకు మొదట్లో రూ.5లక్షల నజరానా ఉండగా ప్రభుత్వం రెట్టింపు నిధులు మంజూరు చేసింది. ఇందుకు సంబంధించి ప్రతి పంచాయతీకి రూ.9.10 లక్షల నిధులు మంజూరయ్యాయి. వీటితో గ్రామాల్లో సీసీ రహదారులు, మురికి కాల్వల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యమివ్వాలి. గ్రామాల్లో ఇష్టారీతిన పనులు చేపడుతుండటంతో అసలు లక్ష్యం పక్కదారి పడుతోంది. ఎన్నికలు జరిగి నాలుగు సంవత్సరాలు గడిచాయి. ఇటీవలె నిధులు మంజూరు కావడంతో పలువురు సర్పంచులు పనులు కొనసాగిస్తుండగా మిగతా గ్రామాల్లో ఇంకా ప్రారంభం కాలేదు. కేవలం మరో పది నెలల కాలం మాత్రమే మిగిలి ఉంది. ఇప్పటికిప్పుడు పనులు చేపట్టినా **(మిగతా 7లో)**



ఈ చిత్రాల్లో కనిపిస్తున్న సీసీ రహదారి పనులు మండలంలోని సుంక్లి గ్రామంలోనిది. పనులు చేపడుతున్న తీరు వీటిని చూస్తే నాణ్యతకు అద్దం పడుతోంది. పనులు చేపడుతున్న సమయంలో నాణ్యత ప్రమాణాల మేరకు సమపాళ్లలో ఇసుక, కాంక్రీటు, సిమెంటు మిశ్రమం లేకపోవడం వల్ల అప్పుడే పగుళ్లు తేలాయి. నాణ్యంగా చేపట్టాల్సిన పనులను ఇష్టారాజ్యంగా చేపడుతుండటంతో పనుల్లోని డొల్లతనం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. సీసీ రహదారుల నిర్మాణంతో ఇబ్బందులు తొలగుతాయనుకున్న ప్రజలు నాసిరకం పనుల పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



హోమియో వైద్యం.. ఎందుకింత దైన్యం..!!

- వైద్యులకు ఇతర జిల్లాల్లో అదనపు బాధ్యతలు
- కింది స్థాయి సిబ్బందిచే పరీక్షలు

మామడ, న్యూస్‌టుడే

హోమియో వైద్యానికి ఈ మధ్య విపరీతమైన ఆధరణ పెరిగింది. దీర్ఘకాలిక వ్యాధులు, ఇతరత్రా అనారోగ్య సమస్యలకు మంచి ఫలితం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో చాలా మంది ఆ చికిత్స వైపు మొగ్గుచూపుతున్నారు. చిన్న మాత్రలతో పెద్ద ప్రయోజనమే కలుగుతోందని నమ్మకం కలిగింది. అందుకే గ్రామాల నుంచి సైతం వైద్యులను వెతుక్కుంటూ పట్టణాలకు వెళ్తున్నారు. దీంతో ప్రయివేటులో వీరికి గిరాకీ బాగానే పెరిగింది. ప్రభుత్వం మాత్రం ఈ విషయంలో పట్టనట్లుగానే వ్యవహరిస్తోంది. హోమియోవైద్యశాలల్లో నెలకొన్న సమస్యలే ఇందుకు నిదర్శనం. జిల్లాలో ఉన్న నాలుగు ప్రభుత్వ హోమియో వైద్యశాలల్లో నెలకొన్న సమస్యలను వివరిస్తూ 'న్యూస్‌టుడే' కథనం...

ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలి

ప్రజలకు ఎంతో నమ్మకం ఉన్న హోమియోచికిత్సను అందుబాటులో ఉంచాల్సిన అవసరముంది. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ హోమియో వైద్యశాల లేదు. ఉన్న నాలుగు **(మిగతా 7లో)**



కళకళలాడుతున్న కడ్తాల్ హోమియో వైద్యశాల

కడ్తాల్‌లో వారానికోసారి.. కిక్కిరిసి పోతారు

ప్రజలకు హోమియోవైద్యంపై ఎంత నమ్మకం పెరిగిందో చెప్పాలంటే సోన్ మండలం కడ్తాల్ గ్రామంలోని హోమియో వైద్యశాలకు 'గురువారం' వెళ్తే కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది. ఇక్కడ పనిచేసే వైద్యుడికి ఆదిలాబాద్‌కు అదనపు బాధ్యతలు ఇచ్చారు. కేవలం వారానికొక్క రోజు మాత్రమే వైద్యుడు కడ్తాల్‌లో అందుబాటులో ఉంటారు. ఇప్పటికే అక్కడ చికిత్స చేయించుకున్న వారికి ఆరోగ్య సమస్యలు నయమవడంతో ఎంతో నమ్మకం పెరిగింది. దీంతో ప్రతి గురువారం వైద్యుడు వస్తాడని వందల మంది పరీక్షించుకునేందుకు వస్తారు. ఒక్క రోజులో 500 మంది చికిత్స కోసం వచ్చిన సందర్భాలున్నాయి. ఇంత మంచి పేరున్న ఆసుపత్రి నుంచి వైద్యునికి డిప్యుటేషన్‌పై పంపించి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. కనీసం నిర్మల్ జిల్లాలోనే ఉన్న ఇతర వైద్యశాలలకన్నా ఆ వైద్యున్ని పంపిస్తే అక్కడి ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. కానీ పక్క జిల్లాకు పంపించి ఇక్కడి ప్రజలకు అసౌకర్యాన్ని కల్పిస్తున్నారు. చికిత్స కోసం పెద్ద సంఖ్యలో జనాలు వస్తున్నందున అదనంగా మందులు పంపించాల్సిన అవసరముంది.



చికిత్స చేస్తున్న వైద్యుడు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

మహిళలను చితకబాదిన ఎస్సై


రోదిస్తున్న విమల


గాయాలు చూపిస్తున్న ఈశ్వరి

నెన్నెల: నెన్నెల మండలం కోనంపేట గ్రామానికి చెందిన కంకణాల ఈశ్వరి, లంబాడితండాకి చెందిన విమలను గుడుంబా విక్రయించొద్దని ఎస్సై చందులాల్ చితకబాదారు. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం సాయంత్రం కోనంపేట గ్రామానికి అబ్కారీ ఎస్సై కిశోర్‌తో కలిసి నెన్నెల ఎస్సై చందులాల్ గుడుంబా విక్రయ కేంద్రాలపై దాడి చేశారు. దాడిలో ఈశ్వరి అనే మహిళ ఇంట్లో గుడుంబా లభించింది. ఎక్కడ నుంచి తీసుకొచ్చారని ఎస్సై చందులాల్ లాఠీతో చితకబాదారు. ఆమె లంబాడితండా నుంచి తెచ్చినట్లు చెప్పడంతో అక్కడ నుంచి ఆమెను తండాకు తీసుకువెళ్లారు. గుడుంబా తయారీదారుల చిరునామా చెప్పడంతో లంబాడితండాలో ఉన్న విమలను చితకబాదారని తెలిపారు. ఇద్దరు మహిళలను లాఠీతో తీవ్రంగా ఎస్సై చితక బాదడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో సోమవారం మంచిర్యాల డీసీపీ కార్యాలయం ముందు ఎంపీటీసీ సభ్యురాలు బుజ్జిబాయి, తెరాస నాయకుడు గోపాల్ లంబాడి హక్కుల పోరాట సమితితో కలిపి మంచిర్యాల డీసీపీ కార్యాలయం ముందు రాస్తారోకో చేసి ఎస్సైపై ఫిర్యాదు చేశారు. కోనంపేట గ్రామానికి చెందిన ఈశ్వరిని లాఠీతో దాడిచేసిన ఎస్సైపై చర్యలు తీసుకోవాలని జడ్పీటీసీ సభ్యురాలు కొడిపే భారతి, తెరాస నాయకులు, శంకర్, తిరుపతిరెడ్డి బెల్లంపల్లి ఎమ్మెల్యే చిన్నయ్యకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఎస్సై చందులాల్ నాయక్‌ను వివరణ కోరగా తాను ఎవరిపై దాడి చేయలేదని చెప్పారు. అనవసరమైన ఆరోపణలు మాత్రమే అని తెలిపారు.


స్వాధీనం చేసుకున్న గుడుంబా డబ్బాలు, చిత్రంలో ఎస్సైలు విజయలక్ష్మి, బాలకృష్ణ, సిబ్బంది

మూడు గ్రామాల్లో గుడుంబా ధ్వంసం

ఆబ్కారీశాఖ దాడులు 500 లీటర్ల పట్టివేత

నీలాయిపేట్(నిర్మల్ గ్రామీణం),న్యూస్‌టుడే: నిర్మల్, మామడ మండలాల్లోని మూడు గ్రామాల్లో సోమవారం ఆబ్కారీశాఖ ఎస్సైలు విజయలక్ష్మి, బాలకృష్ణ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 500 లీటర్ల గుడుంబాను పట్టుకొని ధ్వంసం చేశారు. నిర్మల్ మండలం నీలాయిపేట్, మామడ మండలం రాసిమెట్ల, బూర్గుపల్లి గ్రామాల్లో ఇద్దరు వ్యక్తులు అక్రమంగా కొంత కాలంగా గుడుంబా తయారీ చేస్తున్నారు. సమాచారం తెలుసుకున్న ఎస్సైలు, సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించారు. బెల్లం పానకం స్వాధనం చేసుకొని చేసుకున్నారు. ఇద్దరు గుడుంబా తయారీ దారులకుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సైలు పేర్కొన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో పురుగులమందు తాగి ఇద్దరి ఆత్మహత్య

నేరడిగొండ, న్యూస్‌టుడే: మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన సింగిరెడ్డి శ్రేయ(17) ఆదివారం రాత్రి పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. సింగిరెడ్డి జ్యోతి నర్సారెడ్డి దంపతుల కూతురు శ్రేయ పోచ్చర ఎక్స్‌రోడ్ సమీపంలోని సెయింట్ థామస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. ఆదివారం సెలవురోజు కావడంతో పొచ్చరలోని తమ బంధువుల ఇంటికి నామకరణ శుభకార్యానికి వెళ్లింది. సోమవారం పరీక్ష ఉంది. ఇంటివద్ద చదువుకుంటానని తల్లిదండ్రులకు చెప్పి బంధువులతో కలిసి తేజాపూర్‌కు వచ్చింది. కాసేపటి తరువాత వచ్చిన తల్లి ఇంటిపనులు అలాగే ఉన్నాయని కూతురును మందలించడంతో మనస్తాపానికి గురై మేడపైకి వెళ్లింది. తల్లి మేడపై నున్న శ్రేయను ఎంత పిలిచినా పలకక పోవడంతో, పైకి వెళ్లిచూడగా పురుగుల మందుతాగి అపస్మారక స్థితిలోఉన్నట్లు గమనించారు. స్థానికులకు తెలుపగా వారు 108 వాహనానికి సమాచారం అందించి వెంటనే నిర్మల్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. ఈ మేరకు సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.


మృతిచెందిన శ్రేయ


చంద్రకళ మృతదేహం

జన్నాపూర్‌లో వివాహిత..

కెరమెరి: కుమురంభీం జిల్లా కెరమెరి మండలంలోని జన్నాపూర్‌కు చెందిన వివాహిత చంద్రకళ(40) ఆదివారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రకళ మద్యానికి బానిసైంది. భర్త, కొడుకు మందలించారు. దీంతో మనస్తాపం చెంది పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబసభ్యులు ఆసిఫాబాద్‌కు తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందింది. సోమవారం పోస్టుమార్టర్ అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఓటీపీ లేకుండానే ఖాతా నుంచి డబ్బులు మాయం

మెల్‌బోర్న్‌లో క్రెడిట్ కార్డు సాయంతో కొనుగోళ్లు ● పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు




తనకొచ్చిన మెసేజ్‌ను చూయిస్తున్న రఘుకుమార్; చేవాణికి వచ్చిన మెసేజ్‌లు

ఎదులాపురం, న్యూస్‌టుడే: తన ప్రమేయం లేకుండానే యాక్సిక్ బ్యాంకు ఖాతా నుంచి ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ పట్టణంలో ఆస్ట్రేలియా యూరో డాలర్లు 557(రూ. 29,577) మాయమైన సంఘటన వెలుగు చూసింది. దీంతో బాధితుడు లబోదిబో మంటూ పోలీసులను ఆశ్రయించారు. వివరాల్లోకి వెళితే ఆదిలాబాద్ రిమ్స్ వైద్య కళాశాలలో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న ఎస్. రఘు కుమార్‌కు యాక్సిస్ బ్యాంక్‌లో ఖాతా ఉంది. ఈ ఖాతా నుంచి ఆస్ట్రేలియాలోని బెల్‌బోర్న్ పట్టణంలోని ఏజీఎల్ సేల్స్‌నందు ఆదివారం క్రెడిట్ కార్డు ద్వారా పైమొత్తంతో కొనుగోళ్లు చేశారు. క్రెడిట్ కార్డు ద్వారా కొనుగోళ్లు చేసేప్పుడు ఓటీపీ(రహస్య సంఖ్య) పేర్కొనాల్సి ఉంటుంది. తాను ఎవరికి కూడా ఓటీపీ నంబరు చెప్పనప్పటికీ అంతర్జాతీయ స్థాయిలో లావాదేవీల్లో తన డబ్బును తస్కరించినట్లు ఆయన పేర్కొన్నారు. దేశంలోని ఖాతాదారుల అంతర్జాతీయ లావాదేవీలపై నిఘా ఉంచే ఆ బ్యాంకు వారు ఈ విషయం రఘుకుమార్‌కు ఫోన్ చేసి తెలిపి అతడి క్రెడిట్ కార్డును బ్లాక్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరమే తనకు ఈ విషయం తెలిసిందని ఆయన వాపోయారు. ఈ విషయమై తనకు న్యాయం చేయాలని మావల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయటంతో పాటు ఆ బ్యాంకు వారికి కూడా దరఖాస్తు చేసుకున్నారు. అయితే డిస్ప్యూట్ ఫారం, రిక్వెస్ట్ లేఖ ఇవ్వాలని సూచించగా వారి శాఖకు వాటిని ఈ మెయిల్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. తన ప్రమేయం లేకుండా డబ్బులు కాజేసినా కూడా బ్యాంకు సిబ్బంది తదనగుణంగా స్పందించలేదని ఆయన వాపోయారు.


ధర్నాలో పాల్గొన్న భాజపా నాయకులు

పోలీసులపై చర్యలు తీసుకోవాలని దళిత మోర్చా ధర్నా

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: సిరిసిల్ల జిల్లా తంగెళ్లపెల్లి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన దళితులపై పోలీసుల దుశ్చర్యను నిరసిస్తూ ఘటనకు బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా దళితమోర్చా ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పాలనా ప్రాంగణం ఎదుట ధర్నా చేపట్టారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీలను తగులబెట్టారన్న కారణంగా అమాయకులైన దళితులపై అక్రమంగా కేసులు బనాయించారని ఆరోపించారు. వారిని చిత్రహింసలకు గురిచేసి ఇబ్బందిపెట్టారని, ఈ ఘటనలో కేవలం ఎస్సైని మాత్రమే సస్పెండ్ చేయడం సరికాదని పేర్కొన్నారు. ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి ఇతర ఉన్నతాధికారులపై సైతం చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం పాలనాధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఇందులో సంఘ జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్, నాయకులు సింగారం లక్ష్మణ్, రావుల రాంనాథ్, రచ్చ మల్లేశ్, సామ రాజేశ్వర్‌రెడ్డి, నాయిడి మురళీధర్, మన్నె నారాయణ, శైలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నిన్నటి వరకు శోకసంద్రం.. నేడు ఆ ఇంట ఆనందం

చనిపోయాడని అంతిమ సంస్కారాలు.. తిరిగి రావడంతో సంబరాలు


కుటుంబ సభ్యులతో రవీందర్‌రెడ్డి (వృత్తంలో)

కోతల్‌గాం (భైంసా గ్రామీణం): నిన్నటి వరకు శోకసంద్రంలో మునిగిన ఓ కుటుంబం నేడు సంబరాలు చేసుకుంది.. ఏంటి ఈ కథ అనుకుంటున్నారా.. భైంసా మండలం కోతల్‌గాం గ్రామానికి చెందిన పడిగెల రవీందర్‌రెడ్డి నిర్మల్‌లో ఉంటున్నాడు. అప్పుడప్పుడు కోతల్‌గాం వచ్చి వెళ్తుంటాడు. కొంతకాలంగా ఇంటికి రావడం మానేశాడు. ఇదే క్రమంలో పెంబి మండలంలో వారం రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందడంతో పత్రికల్లో చూసిన కుటుంబీకులు రవీందర్‌రెడ్డిగా భావించి అక్కడి పోలీసులతో మాట్లాడి విషయం చెప్పారు. వీరు పెంబి చేరుకోవడానికి ఆలస్యమవడంతో పోలీసులు మృతదేహాన్ని ఖననం చేశారు. కుటుంబీకులు ఇంటికి చేరుకుని కర్మకాండలు నిర్వహించారు. రెండు రోజుల క్రితం రవీందర్‌రెడ్డి నిర్మల్ ప్రయాణ ప్రాంగణంలో గ్రామానికి చెందిన వ్యక్తికి కనిపించడంతో వారి కుటుంబీకులకు తెలియజేశాడు. నిర్మల్ వెళ్లి తమ వాడిగా నిర్ధరించుకుని ఇంటికి తీసుకొచ్చారు. చనిపోయాడనుకున్న వ్యక్తి తిరిగి రావడంతో ఆ కుటుంబంలో సంతోషం అంతా ఇంతా కాదు. ఇలా వీరు సంబరాలు చేసుకుంటుంటే.. ఆ రోజు మృత్యువాత పడింది ఎవరు.. పోలీసులు ఖననం చేసిన వ్యక్తి ఎవరనేది ప్రశ్నార్థకంగా మారింది.

పరిమళించిన మానవత్వం

● ప్రమాదం బారిన పడిన వృద్ధురాలిని ఆదుకున్న నర్సింగ్ సిబ్బంది

● ఇంటికి చేర్చిన బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు


రిమ్స్‌లో ఉన్న వృద్ధురాలు నాయిన ఆశమ్మను ఇంటికి తరలించడానికి వచ్చిన బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు

ఎదులాపురం, న్యూస్‌టుడే: ఈ చిత్రంలో కనిపిస్తున్న డెబ్బై ఏళ్ల అవ్వకు కొడుకులు, కూతుర్లు, మనుమరాళ్లు.. అందరూ ఉన్నారు. కానీ ప్రమాదం జరిగితే నా అనుకున్న వాళ్లంతా కూడా ఆమెను వదిలేసుకున్నారు. దీంతో దిక్కూ మొక్కూ లేకుండా రిమ్స్‌లో పడి ఉన్న ఆమెను అక్కడి నర్సింగ్ సిబ్బందే అక్కున చేర్చుకొని ఆదరించి చికిత్సలు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే... తలమడుగు మండలం దేవాపూర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు నాయిని ఆశమ్మకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. ఏదో పని ఉండి ఆదిలాబాద్‌కు 15 రోజుల క్రితం వచ్చి తన గ్రామానికి కాలినడకన వెళ్తుండగా ద్విచక్రవాహనం ఢీకొంది. దీంతో ఆమె కుడి కాలు విరిగింది. అక్కడున్న వారు వెంటనే రిమ్స్‌కు తరలించారు. రిమ్స్‌లో పదిహేను రోజులుగా ఆమె చికిత్స పొందుతోంది. గాయాలు మానిపోగా, విరిగిన ఎముక అతుక్కోవడానికి కాలికి వైద్యులు సిమెంటు పట్టి వేశారు. ఈ పదిహేను రోజులు ఆమె గురించి కొడుకులు, కూతుర్లు పట్టించుకోలేదు. దీంతో ఎవరూ ఆమె కోసం రాకపోవటంతో సర్జరీ వార్డులోని నర్సింగ్ సిబ్బంది మమత, సుజాత, అరుణ, నాన్సి, పుష్ప, వార్డు బాయ్ లచ్చీరాం ఆమెకు పెద్ద దిక్కుగా మారారు. రోజూ ఆసుపత్రి నుంచి సరఫరా చేసే ఆహారం అందించడంతో పాటు ఆమెకు అవసరమైన సపర్యాలు చేసి ఆమె కోలుకునేలా చేశారు. ఈ విషయం తెలుసుకున్న రిమ్స్‌లో విధులు నిర్వహించే కానిస్టేబుల్ రమేష్ సాయంతో బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు అబ్దుల్ అజీజ్, పృథ్వి ప్రమోద్‌లు ఆమెను దేవాపూర్‌లోని ఆమె ఇంటికి తరలించారు.

ఉద్యోగావకాశాలు
APPOINTMENTS

Urgently Required for ADNH Compass in UAE.
• CLEANERS - 500 Nos. Salary: AED. 800+150=950
Free Food + Accommodation & Transportation or Allowance Provided by Company
Candidates Must be Min. 10th School Pass, Must Read, Write & Speak Basic English. Age Criteria Min 24 to 38 Yrs of Age.
Candidates Must Bring Original Passports & 20 White Background Passport Size Photographs & all Educational & Experience Certificates.
Client Interviews on 31-08-2017
At: Nimmala Garden Mamidipelly Armoor Nizamabad District. Ph: 8332014999
DEWAN CONSULTANTS PVT.LTD. - MUMBAI.
Regn. No. 0642/ COM/ 1000+ /5/5926/2002. ARN: PT5892897

Mahindra
WALK IN INTERVIEW
ఆదర్శ ఆటోమొబైల్స్ (మహీంద్రా ట్రాక్టర్స్) నందు పని చేయుటకు అనుభవజ్ఞులైన వారు సంప్రదించగలరు.
● సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ● వర్క్‌షాపు మేనేజర్ (2 సం॥ల అనుభవం)
● స్పేర్‌పార్ట్స్ మేనేజర్ ● అకౌంట్స్ & కంప్యూటర్ ఆపరేటర్ ● మెకానిక్స్
ఇంటర్వ్యూ : తేది: 30-08-2017, బుధవారం రోజున
ఉ॥ 10:30 గం॥ల నుండి సా॥ 5:00 గం॥ల వరకు.
స్థలం : నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల లోని ఆదర్శ ఆటోమొబైల్స్ (మహీంద్రా ట్రాక్టర్ షోరూం) నందు.
మరిన్ని వివరములకు సంప్రదించండి.
సెల్: 9059963603
ఈనాడు/నిర్మల్/8008709962

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

తొలగనున్న ఇబ్బందులు

- ఆధునిక హంగులు, సకల సౌకర్యాలు
- పూర్తయిన నిర్మల్‌లో ప్రభుత్వ బాలికల, బాలుర జూనియర్ కళాశాలల భవనాలు
- నేడు ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి చేతుల మీదుగా ప్రారంభోత్సవం



ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల భవనం



ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల భవనం

నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే:

పురాతనమైన భవనాలు.. అరకొర వసతులు.. ప్రయోగాలకు సరైన గదులు లేక.. ఇలా అనేక రకాలుగా మాధ్యమిక విద్యనభ్యసించే విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలు ఇక నుంచి తొలగనున్నాయి. నిర్మల్ జిల్లా కేంద్రంలో అత్యాధునిక హంగులతో, సకల సౌకర్యాలతో ప్రభుత్వ బాలికల, బాలుర జూనియర్ కళాశాలల భవనాలను వేర్వేరుగా నిర్మించారు. వీటిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి చేతుల మీదుగా మంగళవారం ప్రారంభోత్సవం జరుతున్న నేపథ్యంలో 'న్యూస్‌టుడే' కథనం.

అనేక ఇబ్బందుల మధ్య...

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల, బాలుర జూనియర్ కళాశాలల భవనాలు ఏళ్ల క్రితం నిర్మించినవి. దీంతో సరైన సౌకర్యాలు లేక నిత్యం మాధ్యమిక విద్యనభ్యసించే విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొనేవారు. బాలికల జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సోమవార్‌పేట్‌లో ఒకే మైదానంలో నిర్వహించేవారు. దీంతో చదువులకు తీవ్ర ఆటంకాలు కలిగేవి. అలాగే బాలుర జూనియర్ కళాశాల భవనం సైతం పురాతనమైనది కావడంతో ఏ చిన్నపాటి వర్షం కురిసినా గదుల్లోకి నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. సరైన తరగతి గదులు లేక, ప్రయోగాల కోసం ప్రత్యేకమైన సదుపాయాలు లేక, మౌలిక వసతుల లేమితో నిత్యం కష్టాలను ఎదుర్కొనేవారు. అలాగే ఈ కళాశాలల్లో సరైన ప్రయోగశాలలు కూడా లేవు.



తాగునీటి కోసం ఏర్పాటు చేసిన శుద్ధ జల ప్లాంటు

కార్పొరేట్ విద్యాసంస్థలను తలపించేలా...

విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను గుర్తించిన ప్రభుత్వం ఈ రెండు కళాశాలల భవనాల నిర్మాణం కోసం నిధులను కేటాయించింది. తెలంగాణ రాష్ట్ర విద్యా, సంక్షేమ సదుపాయాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బాలుర జూనియర్ కళాశాల భవన నిర్మాణం కోసం రూ.2.50కోట్లు, బాలికల కళాశాల భవన నిర్మాణం కోసం రూ. 2.90 కోట్లు విడుదల చేసింది. దీంతో పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి రెండున్నర ఎకరాల చొప్పున రెండు కళాశాలలకు అయిదు ఎకరాల్లో వేర్వేరుగా, పక్కపక్కనే భవనాల నిర్మాణాలు పూర్తి చేశారు. అత్యాధునికమైన హంగులతో రెండు అంతస్తుల్లో జరిగిన ఈ భవనాల్లోని సదుపాయాలు చూస్తుంటే కార్పొరేట్ కళాశాలలను తలపిస్తున్నాయి. ప్రిన్సిపల్, అధ్యాపక సిబ్బందికి వేర్వేరుగా గదులు, 12 తరగతి గదులను నిర్మించారు. విశాలమైన తరగతి గదులు, విద్యుద్ధీకరణ, ఫ్యాన్లు వంటి వాటిని ఏర్పాటు చేశారు. కింద, పై అంతస్తుల్లో ఆధునిక హంగులతో శౌచాలయాలు, మరుగుదొడ్లు నిర్మించారు. స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ఒక్కో భవనంలో 500లీటర్ల శుద్ధ జల ప్లాంట్లను సైతం ఏర్పాటు చేశారు. ఈ భవనాలకు వేసిన రంగులను చూస్తుంటే కార్పొరేట్ విద్యాసంస్థల మాదిరిగా కనిపిస్తున్నాయి.

పూర్తి రక్షణగా...

నూతన భవనాల నిర్మాణాలతో విద్యార్థులు ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలు దూరం కానున్నాయి. బాలికల విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కళాశాల చుట్టూ ఎత్తైన ప్రహరీ నిర్మించడంతో పాటు వచ్చే సందర్శకులు కూర్చొనేందుకు వీలుగా అక్కడ ఉన్న చెట్ల వద్ద ప్రత్యేకంగా బల్లలను నిర్మించారు.

నేడు ఉప ముఖ్యమంత్రిచే..

ప్రభుత్వ బాలికల, బాలుర జూనియర్ కళాశాలల నూతన భవనాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి మంగళవారం ప్రారంభోత్సవం చేయనున్నారు. దీంతో ఏళ్లుగా విద్యార్థులు ఎదుర్కొంటున్న కష్టాలు ఇక దూరం కానున్నాయి. కాగా భవన నిర్మాణాల కాలపరిమితి కంటే ముందుగానే పూర్తి కావడంతో ప్రజాప్రతినిధులు, అధికారులు హర్షం వ్యక్తం చేశారు. ఆరు నెలలు ముందుగా బాలుర, మూడు నెలల ముందుగా బాలికల జూనియర్ కళాశాలల భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయి.

చాలా సంతోషంగా ఉంది

- కీర్తి, ఎంపీసీ ద్వితీయ సంవత్సరం, బాలికల జూనియర్ కళాశాల



మేము ప్రస్తుతం విద్యాభ్యాసం కొనసాగిస్తున్న సోమవార్‌పేట్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సరైన సదుపాయాలు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాం. ప్రస్తుతం చేపట్టిన భవన నిర్మాణం చాలా అత్యాధునికంగా ఉంది. అన్ని సౌకర్యాలు ఉన్నాయి. మాలాంటి విద్యార్థినుల కోసం భవన నిర్మాణం చేపట్టి మా సమస్యలను దూరం చేయడం చాలా సంతోషంగా ఉంది.

సకల సౌకర్యాలతో...

- ప్రభాకర్, డీఈ, టీఈడబ్ల్యూఐడీసీ, నిర్మల్



భవన నిర్మాణాలను సకల సౌకర్యాలతో చేపట్టాం. పనుల విషయంలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పూర్తి పర్యవేక్షణ జరిపి అత్యాధునిక హంగులతో నిర్మించాం. విద్యార్థులకు తాగునీటి కోసం శుద్ధ జల ప్లాంట్లను రెండు భవనాల్లోనూ ఏర్పాటు చేశాం. విశాలమైన తరగతి గదులు, విద్యుదీకరణ, ఫ్యాన్లు వంటివాటిని ఏర్పాటు చేశాం.



కుభీరులోని ఎస్సీ వసతిగృహంలో విచారిస్తున్న ఏఎస్‌డబ్ల్యూఓ అలీం

పట్టిక ప్రకారం భోజనం అందిస్తాం

ఎస్సీవసతి గృహాల ఏఎస్‌డబ్ల్యూఓ ఎంఏ అలీం

కుభీరు, న్యూస్‌టుడే: 'ఉడకని కూర..నీళ్ల పప్పు' అనే శీర్షికన 'ఈనాడు' జిల్లా సంచికలో సోమవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. కుభీరులోని ఎస్సీ బాలుర వసతిగృహాన్ని ఏఎస్‌డబ్ల్యూఓ ఎంఏ అలీం సోమవారం పరిశీలించారు. ఆదివారం విద్యార్థులకు పట్టిక ప్రకారం ఎందుకు కోడికూరతో కూడిన భోజనం ఇవ్వలేదని సంక్షేమాధికారి భాస్కర్‌ను ప్రశ్నించారు. విద్యార్థులను పిలిపించి మీకు రోజు పట్టికతో కూడిన భోజనం అందిస్తున్నారా అని అడిగారు. వసతిగృహంలో వినాయక ప్రతిమను పెట్టటంతో కోడికూర వద్దని చెప్పామని విద్యార్థులు ఏఎస్‌డబ్ల్యూఓకు బదులు ఇచ్చారు. సగానికి పైగా ఆదివారం విద్యార్థులు ఎందుకు భోజనం చేయలేదని సంక్షేమాధికారి భాస్కర్‌ను వివరణకోరగా రాష్ట్ర సరిహద్దు గ్రామం పాలజ్‌లో కొలువుదీరిన వినాయకుడిని దర్శించుకోవటానికి వెళ్లారని చెప్పారు. అనంతరం పదోతరగతి విద్యార్థులతో మాట్లాడిన అలీం పదిలో బాగా చదువుకుంటూ సంపూర్ణ ఉత్తీర్ణతను సాధించాలని కోరారు. పట్టికతో పాటు, విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

గోనిషేధ చట్టం అమలు పరచాలని వినతి

సారంగాపూర్, న్యూస్‌టుడే: భారత దేశంలో పవిత్రంగా భావించే ఆవులను రక్షించేందుకు గోనిషేధ చట్టాన్ని అమలు పరచాలని కోరుతూ సోమవారం మండల హిందూవాహిని శాఖ ఆధ్వర్యంలో ఉప తహసీల్దార్ రాఘవేంద్రరావు, ఎస్సై ఎం.రవీందర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కొందరు గోమాంసం విక్రయాన్ని వ్యాపారంగా మలుచుకొని ఆవుల హత్యలకు పాల్పడుతున్నారన్నారు. ప్రత్యేక తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేసి గోవుల సంరక్షణకు ప్రభుత్వం చొరవచూపాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆ సంఘం మండలాధ్యక్షుడు దాసరి ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షులు కరిపె విలాస్, నాయకులు దాత్రిక రాము, ప్రకాష్, కొత్తూర్ ఉదయ్, ప్రవీణ్, శ్రీకాంత్, నితీష్, సాయికుమార్ తదితరులు ఉన్నారు.

కళలు సంస్కృతికి ప్రతిరూపాలు

మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: కళలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపాలని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ సాంస్కృతిక సారథి, తెలంగాణ జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని నటరాజ్‌నగర్ వైఎస్సార్ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం సాయంత్రం జానపద జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి, ఆచార వ్యవహారాలను కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆంధ్రాపాలకుల నిర్లక్ష్యంతో మరుగునపడిన తెలంగాణ సంప్రదాయాలు, కళలను వెలుగులోకి తీసుకురావడానికి ప్రభుత్వం విశేషకృషి చేస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కళల పాత్ర కీలకమన్నారు. అనంతరం వివిధ కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ అప్పాల గణేశ్‌చక్రవర్తి, మార్కెట్‌కమిటీ అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ ఎర్రవోతు రాజేందర్, తెలంగాణ జానపద కళాకారుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు కృష్ణంరాజు, నాయకులు నేల్ల అరుణ్, ధర్మాజిగారి శ్రీనివాస్, తోట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



కళాకారుల ప్రదర్శనలు



సాంస్కృతిక ప్రదర్శనలు తిలకిస్తున్న మంత్రి అల్లోల, ఇతర నాయకులు

పార్టీ బలోపేతానికి ఐక్యంగా కృషిచేయాలి

నిర్మల్ పట్టణం: ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశంలో అమలవుతున్న సంక్షేమపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషిచేస్తూ భాజపా బలోపేతానికి పాటుపడాలని భారతీయ జనతా బీసీమోర్చా జిల్లా అధ్యక్షుడు నాంపెల్లి శశిరాజ్‌వర్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అన్నివర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా భాజపా పనిచేస్తోందన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలు, ప్రజల ఇబ్బందులను గుర్తిస్తూ వాటి పరిష్కారానికి ఎప్పటికప్పుడు ఆందోళనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం బీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాలం నరేందర్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో భాజపా జిల్లా కార్యదర్శి రచ్చ మల్లేశ్, పట్టణాధ్యక్షుడు నాయిడి మురళీధర్, నాయకులు బ్రహ్మరౌతు సంతోశ్, ఆడెపు సుభాశ్ తదితరులు పాల్గొన్నారు.



కండువా కప్పి అభినందిస్తున్న దృశ్యం

కరాటే పోటీల్లో నిర్మల్ విద్యార్థుల ప్రతిభ

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: హైదరాబాదులోని అంబర్‌పేట్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన 33వ జాతీయస్థాయి షోటోకాన్ కరాటే పోటీల్లో నిర్మల్‌కు చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభను చాటారు. కటా విభాగంలో జశ్విత, శ్రీవాత్సవ, శ్రీవర్ష, పీయూష్‌చౌరాసియాలు బంగారు పతకాలు సాధించగా హృషికేశ్ వెండిపతకం సాధించాడు. కుమితె విభాగంలో ప్రణవి, జశ్విత, పీయూష్ చౌరాసియా బంగారు పతకాలు దక్కించుకోగా సంతోషిణి వెండిపతకం దక్కించుకుంది. ఈ మేరకు సోమవారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ కరాటే సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చుక్క ధర్మరాజ్, ప్రధాన కార్యదర్శి తేజేందర్‌సింగ్‌భాటియాలు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, శిక్షకులు భూషణ్, చిరంజీవి, అభిలాశ్ తదితరులు పాల్గొన్నారు.



కరాటే పోటీలో ప్రతిభ చాటిన విద్యార్థులు

DIMPY ITI
Near సబ్ స్టేషన్, రాంనగర్, మంచిర్యాల
కోర్సులు: ఎలక్ట్రీషియన్, ఫిట్టర్
Online లో అడ్మిషన్ల కొరకై అప్లై చేసుకోగలరు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

మాకు ఆత్మీయులు నూతుల భూపతిరెడ్డి గారికి
హార్ధిక శుభాకాంక్షలు



శ్రీ నూతుల భూపతిరెడ్డి గారు
జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు
రెడ్డి జాగృతి జిల్లా కార్యవర్గం - నిర్మల్
మున్సిపల్ కౌన్సిలర్, 27వ వార్డు, నిర్మల్.

సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తూ...
అందరికీ అండగా నిలుస్తున్న రెడ్డి బాంధవుడు
శ్రీ నూతుల భూపతిరెడ్డి గారు రెడ్డి జాగృతి జిల్లా
కార్యనిర్వహక అధ్యక్షులుగా నియమితులైన
శుభవేళ వారికి మా హార్ధిక శుభాకాంక్షలు.
వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు
అలంకరించాలని కోరుకుంటూ....
ఆత్మీయ మిత్రబృందం...



నూతికాడి రాజారెడ్డి
మునిపల్లి గ్రా॥ Ex- సర్పంచ్

బి.గంగారెడ్డి
నిర్మల్

చెన్నమనేని ప్రసాద్‌రావు
శాంతినగర్, నిర్మల్

ఠాకూర్ వికాస్‌సింగ్
శ్రీనగర్, నిర్మల్

పటేల్ మల్లారెడ్డి
శాంతినగర్, నిర్మల్

రాటి సాయన్న
శాంతినగర్, నిర్మల్

నిర్మల్

డీజే నిర్వాహకుడి బైండోవర్

సోన్, న్యూస్‌టుడే : డీజే నిర్వాహకుడిని ముందస్తుగా తహసీల్దార్ కె.శివప్రసాద్ ముందు సోమవారం ఒకరిని బైండోవర్ చేసినట్లు ఎస్సై ప్రేమ్‌దీప్ తెలిపారు. మండలంలోని న్యూవెల్మల్ గ్రామానికి చెందిన ఓరు గంటి నర్సయ్యను ముందస్తు చర్యగా బైండోవర్ చేశామన్నారు. గణేష్ నవరాత్రులలో డీజేకు ఎలాంటి అనుమతి లేదన్నారు. ఇతర డీజే నిర్వాహకులను సైతం బైండోవర్ చేయునున్నట్లు తెలిపారు. ఇందులో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నిలువెత్తు నిర్లక్ష్యం.. కొత్త భవనమే సాక్ష్యం

మామడ, న్యూస్‌టుడే: ప్రభుత్వ పనులను గుత్తేదారులు ఇష్టారాజ్యంగా చేస్తున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. రూ.లక్షలు ఖర్చుపెట్టి నిర్మించిన భవనాలను నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారు. వీటన్నింటికీ సజీవ సాక్ష్యం మండలంలోని బండలఖానాపూర్‌లో నిర్మించిన అంగన్‌వాడీ భవనం. అద్దె ఇంట్లో పిల్లలు అవస్థలు పడుతున్నారని సొంతది నిర్మించారు. కొత్తది నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తోంది. అయినా ఆ భవనంలోకి కేంద్రం మార్చలేదు. ఇరుకు గదికి అద్దె చెల్లిస్తూ కొనసాగిస్తున్నారు. అందులో ఎరువుల బస్తాలు న్నాయి. పిల్లలు వాటిపైనే కూర్చుంటున్నారు. ప్రమాదం పొంది ఉంది. కొత్త భవనంలోకి మార్చక పోవడానికి చిన్న కారణం ఉంది. భవనం ముందర మరుగుదొడ్డి నిర్మాణం కోసం పెద్ద గుంత తవ్వారు. తవ్విన మట్టిని నిర్మించిన భవనంలోనే పోశారు. దారి లేకుండా చేశారు. ఐదారు నెలలుగా అటువైపెవరూ కన్నెత్తి చూడట్లేదు. వర్షం నీరంతా అందులో నిలుస్తోంది. నిర్మాణం ఇప్పుడే పగుళ్లు తేలుతోంది. అంగన్‌వాడీ(అద్దె) కేంద్రంలో అన్ని ఇబ్బందులు పడుతున్నా అధికారులెవరూ పట్టించుకోకపోవడం..గుత్తేదారుని పిలిచి పనులు చేయించకపోవడం బాధాకరం.



నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనం ముందర తవ్వి వదిలేసిన మరుగుదొడ్డి గుంత



ఇరుకు అద్దె గదిలో ఎరువుల బస్తాలపై కూర్చున్న పిల్లలు



మంత్రి సమక్షంలో తెరాసలో చేరుతున్న విద్యా కమిటీ ఛైర్మన్

మంత్రి సమక్షంలో తెరాసలో చేరిక

సోన్, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ నవకాంత్ సోమవారం మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సమక్షంలో తెరాస పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తెరాసలో చేరుతున్నారని తెలిపారు. సోన్‌లో కార్యకర్తలందరు సమష్టిగా పని చేసి పార్టీకి మంచి పేరు తీసుకురావలన్నారు. కార్యక్రమంలో తెరాస రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణగౌడ్, ఎర్రవోతు రాజేందర్, రాంచందర్, మండల తెరాస కన్వీనర్ మోయినొద్దిన్, ఉపాధ్యక్షులు నర్సయ్య, కార్యకర్తలు రాము, శ్రీనివాస్, రమేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని నిరసన

నిర్మల్, న్యూస్‌టుడే: ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పాలనాప్రాంగణం ఎదుట నిరసన ప్రదర్శించారు. 2004 నుంచి పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు లేకపోవడంతో ఉద్యోగ విరమణ తర్వాత భద్రత ఉండదని పేర్కొన్నారు. సీపీఎస్ విధానంలో కొనసాగుతున్న వారందరికీ పాత పెన్షన్ అమలు చేయాలన్నారు. అనంతరం జిల్లా సంయుక్త పాలనాధికారి సీహెచ్.శివలింగయ్యకు వినతిపత్రం అందజేశారు. ఇందులో సమితి నాయకులు రామారావు, జుట్టు గజేందర్, వై.సాయన్న, కృష్ణారావు, భూమేశ్, ధర్మారావు, సీహెచ్.సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

యువత పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

లక్ష్మణచాంద, న్యూస్‌టుడే: గ్రామాల్లోని యువత అంతర్జాలం వదిలి పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని ఛత్రపతి శివాజీ ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు మెడిసెమ్మె రాజు అన్నారు. మండలంలోని నర్సాపూర్(డబ్ల్యూ) గ్రామంలో ఛత్రపతి శివాజీ ఉత్సవ సమితి గ్రంథాలయాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ యువత చరవాణి, అంతర్జాలంలో లీనమైపోతున్నారని, వాటివల్ల ప్రయోజనం లేదని ఒక మంచి పుస్తకం చదివితే బాగుంటుందన్నారు. ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరు చైనా వస్తువులను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు కిరణ్, నవీద్‌మురాని, సహాయకులు శివఅన్వేష్, 160 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. విశ్రాంత యోగా శిక్షకులు అన్నారావు, రాఘవులు, సర్పంచి బోడరాజేశ్వర్, గ్రామస్థులు గణేష్, మధు, జీవన్‌రెడ్డి, రమేష్, మహిపాల్, సాగర్, నర్సారెడ్డి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్(డబ్ల్యూ)లో గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న సంఘ నాయకులు, గ్రామస్థులు, యువకులు



కదిలిలో అన్నా భావు సాఠే జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రజలు

ఘనంగా అన్నా భావుసాఠే జయంతి

దిలావర్‌పూర్, న్యూస్‌టుడే: మండలంలోని కదిలి గ్రామంలో సోమవారం అన్నా భావుసాఠె జయంతిని గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు భుజంగ్‌రావు, దత్తురాం, మారుతి, గంగాధర పటేల్, సీతారాం పటేల్, రాంచందర్, మల్లాజీ, విష్ణుకాంత్, సంజీవ్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండల కార్యవర్గం ఎన్నిక

దిలావర్‌పూర్, న్యూస్‌టుడే: దిలావర్‌పూర్ మండల పీఆర్‌టీయూ కార్యవర్గం ఎన్నిక మండలంలోని కొత్తలోలం ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించారు. మండల అధ్యక్షుడు చక్రాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కే.అశోక్, అసోసియేట్ అధ్యక్షుడిగా బి.చిన్నయ్య, కార్యదర్శిగా మోహన్, కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షిద్దాం

లక్ష్మణచాంద: హిందువులందరూ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షిద్దామని ఇందూరు జిల్లా బజరంగ్‌దళ్ విభాగ్ సహాయ ప్రయోజక్ ఎడిపెల్లి నరేందర్ అన్నారు. మండలంలోని ధర్మారంలో పర్యటించారు. ఈ సందర్భంగా భజరంగ్‌దళ్ గ్రామ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బజరంగ్‌దళ్ ప్రముఖ్‌గా రాజుల శ్రీకాంత్, సహప్రముఖ్‌గా కొడుపుగంటి శ్యామ్‌కుమార్, కార్యదర్శిగా మల్లెల సుమన్, గోరక్షక్ ప్రముఖ్‌గా కాశ హరీష్, విద్యార్థి ప్రముఖ్‌గా మల్లెల చందు, వ్యాయాంశాల ప్రముఖ్‌గా మల్లెల భరత్, న్యాయ సలహాదారునిగా గజ్జెల శ్రీకాంత్, సంస్థాన్ ప్రముఖ్‌గా రాజుల విజయ్‌ను ఎన్నుకున్నారు.

కస్తూర్బాలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

★ టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేశ్వర్

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ స్థానిక పాలనాప్రాంగణం ఎదుట సోమవారం చేపట్టిన ధర్నా శిబిరంలో మాట్లాడారు. వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, ఉచిత వైద్యం కోసం ఆరోగ్య కార్డులు జారీచేయాలని పేర్కొన్నారు. వేసవి సెలవుల వేతనం చెల్లించాలని, ఆదివారం, ఇతర సెలవుదినాల్లో పనిచేసినవారికి మరుసటిరోజు సెలవు ఇవ్వాలన్నారు. ఉద్యోగుల వేతనాలను సైతం పెంచాలని సూచించారు. సమానపనికి సమానవేతనం ఇవ్వాలంటూ సుప్రీంకోర్టు గతంలోనే ఆదేశించినా అది క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోకపోవడం దారుణమన్నారు. అనంతరం జిల్లా పాలనాధికారి ఇలంబరిదికి సమస్యలను వివరించారు. వీరి ధర్నాలకు ఐకాస నాయకులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు వి.అంజయ్య, నాయకులు అశోక్, బక్కన్న, చింతామణి, లక్ష్మణ్, పుష్పలత, గీతారాణి, శ్వేత, శైలజ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పరమేశ్వర్

కూరగాయల సాగుపై ప్రధానోపాధ్యాయుడికి అభినందన

న్యూపోచంపాడ్(నిర్మల్ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని న్యూపోచంపాడ్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో సాగుచేయగా పండిన కూరగాయలను సోమవారం డీఈవో ప్రణీతకు, ఎంఈవో సురేష్‌కు చూపించారు. సేంద్రియ ఎరువులతో సాగుచేసి పండించిన పలు రకాల కూరగాయలను విద్యార్థులకు వండిపెడుతున్న వివరాలను తెలిపారు. కూరగాయలు సాగుచేసి నాణ్యమైన కూరగాయలతో విద్యార్థులకు భోజనం పెట్టడం పట్ల షబ్బీర్‌అలీని డీఈవో ప్రణీత అభినందించారు. ఎంతో ఓపికతో సొంత డబ్బులు ఖర్చు చేసి భూమిని చదును చేయడం కూరగాయల సాగుతో పాటు విద్యార్థులకు ఆంగ్ల భోధనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం పట్ల ప్రశంసించారు. ఆయా గ్రామాల్లో అనువైన స్థలాలుంటే ప్రతి ఒక్కరు కూరగాయల సాగుపై శ్రద్ధచూపాలన్నారు.



కూరగాయలను డీఈవో ప్రణీతకు చూపిస్తున్న ప్రధానోపాధ్యాయుడు షబ్బీర్‌అలీ

నిర్మల్

ప్రతిభ కనబర్చిన విద్యార్థినికి ఆర్థిక సాయం

దిలావర్‌పూర్: పది ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన మండలంలోని బన్సపల్లి ఉన్నత పాఠశాల తేజస్వినికి గ్రామానికి చెందిన మాధ్యమిక విద్యా విశ్రాంత సంయుక్త సంచాలకులు, భాజపా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పూండ్రు లక్ష్మారెడ్డి రూ. 5వేల ఆర్థిక సాయాన్ని అందించారు. తన తండ్రి పూండ్రు రాజరెడ్డి స్మారకార్థం గత ఏడాది నుంచి ఈ విరాళం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు
మీ బంధువులు, మిత్రులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులకు పదవీ విరమణ సందర్భంగా ఈనాడు దినపత్రికలో శుభాకాంక్షలు తెలపాలనుకుంటున్నారా ? తక్కువ ధరలో ప్రకటనల కోసం ఈనాడు ప్రతినిధిని సంప్రదించండి లేదా ఈ నెంబరుకు ఫోన్ చేయండి
★ GST వర్తించును
9000566042
8008709962, 8008499968

రెండు పడక గదుల ఇళ్లకు అర్జీల వెల్లువ

★ నాలుగు పంచాయతీల్లో 1850 దరఖాస్తులు

సారంగాపూర్,న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న రెండు పడక గదుల ఇళ్ల పథానికి ప్రజల్లో తీవ్ర పోటి నెలకొంది. సోమవారం మండల కేంద్రంతో పాటు జామ్, ధని, చించోలి(ఎం) పంచాయతీల్లో ఆయా సర్పంచుల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. రెండు పడక గదుల ఇళ్ల పథకానికి అర్హులకు ఉండాల్సిన విధివిధానాలను ఎంపీడీవో జి.గంగాధర్ ఆయా గ్రామసభల్లో ప్రజలకు వెల్లడించారు. అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. దీంతో ఎక్కడికి వెళ్లిన అర్జీలు వెల్లువెత్తాయి. నాలుగు పంచాయతీల్లో సుమారు 1850 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇంకా రానున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. గ్రామ సభల్లో మార్కెట్ ఛైర్మన్ రాజ్‌మహ్మద్, సర్పంచులు దేవి శంకర్, నలిమెల రాజవ్వ, తుల లక్ష్మి, కొట్టాల చిన్నమ్మ, ఎంపీటీసీ సభ్యులు కొత్తూర్ ఎర్రవ్వ, బోసాని గంగామణి, గుర్రం మహేష్, దాసరి విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, అశోక్, ఫిషన్, సృజన ఆయా గ్రామాల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



సారంగాపూర్‌లో మాట్లాడుతున్న ఎంపీడీవో గంగాధర్



నీలాయిపేట్‌లో గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీడీవో గజ్జారాం

పలు గ్రామాల్లో గ్రామసభలు

నీలాయిపేట్(నిర్మల్ గ్రామీణం): మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఇళ్ల నిర్మాణాల దరఖాస్తులు పరిశీలన, దరఖాస్తులు స్వీకరణపై మండల అభివృద్ధి అధికారి గజ్జారాం ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. నీలాయిపేట్, మంజులాపూర్, చిట్యాల్, కొండాపూర్, అక్కాపూర్, ముక్టాపూర్ , కౌట్ల(కె), డ్యాంగాపూర్, ఎల్లపెల్లి, అనంతపేట్, వెంగ్వాపేట్, తల్వేద, వెంకటాపూర్ గ్రామాల్లో గృహనిర్మాణాల దరఖాస్తులు తీసుకున్నారు. గతం 2011లో అధికారులు ఇళ్ల నిర్మాణాలపై నిర్వహించిన సర్వేలో పేర్కొన్న లబ్ధిదారుల వివరాలపై సభలో చర్చించారు. దీంతో పాటు షెడ్యూల్ కులాలకు సంబంధించిన రుణాలకై లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ మోహన్, ఆయా గ్రామాల సర్పంచులు గాండ్ల విలాస్, చెనిగరపు నరేష్, పడకంటి మానస, మేకల సునిత, బోండ్ల శ్రీవాణి, గిరిగంటి చంద్రశేఖర్, రేణి అనిత, ముక్కెర ముత్తన్న, భీంరావు, గాడీ నాగ భూషణం, చింతకింది నర్సయ్య, గుజ్జుల లక్ష్మి, వీర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

FOREST OFFICERS
FSO (90 Posts)/FBO (1857 Posts)
General Knowledge (100 Marks)
General Mathematics (100 Marks)
Classes start on 28-08-2017
Timings : 10 to 12.30, 3 to 5.30, 5 to 7.30
ABHEESTA ACADEMY
C/o. VASHISTA DEGREE COLLEGE, NIRMAL.
Cell : 9440038869, 9246816996

హార్ధిక శుభాకాంక్షలు



శ్రీ తోట శ్రీనివాస్
సారంగాపూర్ మండల PRTU అధ్యక్షులు



శ్రీ అంబకంటి సతీష్‌కుమార్
సారంగాపూర్ మండల PRTU ప్రధాన కార్యదర్శి

శ్రీ తోట శ్రీనివాస్ గారు అధ్యక్షులుగా, శ్రీ అంబకంటి సతీష్‌కుమార్ గారు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన శుభసందర్భంగా ఇవే మా హార్ధిక శుభాకాంక్షలు.



గాండ్ల లింగన్న, టీచర్
R/o. సోన్

నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: పాత పింఛన్ విధానమే అమలుచేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎస్ ఉద్యోగులు చేపట్టిన పోరాటానికి పట్టణంలోని జుమ్మెరాత్‌పేట్ ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు మద్దతు తెలిపారు. ఈ మేరకు సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ప్రభుత్వం స్పందించిన సీపీఎస్ విధానం రద్దుచేయాలని కోరారు. సీపీఎస్ విధానం వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులను వివరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ నిర్మల్ సెక్టార్ అధ్యక్షుడు జె.లక్ష్మణ్, స్టాఫ్ సెక్రటరీ కె.వెంకటేశ్వర్లు, ఎన్‌జీసీ జిల్లా సమన్వయకర్త డి.మోహన్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన ఉపాధ్యాయులు

నవరాత్రి ఉత్సవాల విజయవంతానికి సహకరించండి

నిర్మల్ పట్టణం: జిల్లాకేంద్రంలో నిర్వహిస్తున్న గణేశ్ నవరాత్రి ఉత్సవాలు విజయవంతమయ్యేందుకు మున్సిపల్ పాలకవర్గం, అధికారులు సహకరించాలని కోరుతూ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్మన్ అప్పాల గణేశ్‌చక్రవర్తికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని గణేశ్ మండపాల వద్ద విద్యుత్తు ఏర్పాట్లు చేయాలని, పట్టణంలో రెండుపూటలా తాగునీరు సరఫరాచేయాలని పేర్కొన్నారు. నిమజ్జనోత్సవం సక్రమంగా జరిగేలా రహదారులకు మరమ్మతులు చేపట్టాలని, విద్యుత్తు ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. వినాయకసాగర్ వద్ద నిరంతర విద్యుత్తు సరఫరా జరిగేలా చూడాలని, అవసరమైతే జనరేటర్ ఏర్పాటుచేయాలని పేర్కొన్నారు. లలితోత్సవాల సమయంలో అన్ని మండపాలకు ప్రసాదాన్ని అందజేయాలన్నారు. వినతిపత్రం అందజేసినవారిలో సమితి అధ్యక్షుడు పతికె రాజేందర్, ప్రధాన కార్యదర్శి ముప్పిడి రవి, నాయకులు గండ్రత్ రమేశ్, ఎడిపెల్లి నరేందర్, దొనగిరి మురళి, కపిల్ మాహూరం, సముద్రాల వెంకటి, కూన ఈశ్వర్, సల్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ ఛైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న సమితి నాయకులు

అలరించిన అవధార్య భజన సంకీర్తనలు

నిర్మల్: పట్టణంలోని సోఫినగర్‌లోని బాలికల గురుకుల విద్యాలయంలో ప్రతిష్ఠించిన గణనాథుని వద్ద సోమవారం నిర్వహించిన అవధార్య భజన సంకీర్తనలు అలరించాయి. విద్యార్థినులు ఆలపించిన భక్తిగీతాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అన్నపూర్ణ సేవాసమితి అధ్యక్షుడు అర్జున్‌రెడ్డి, సంస్కృతభాషా ప్రచార సమితి అధ్యక్షుడు వెంకట్, ప్రిన్సిపల్ నందకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హార్ధిక శుభాకాంక్షలు



శ్రీ అంబకంటి సతీష్‌కుమార్
సారంగాపూర్ మండల PRTU ప్రధాన కార్యదర్శి

స్నేహశీలి, కార్యదీక్షాపరులు, శ్రేయోభిలాషి, మా తోటి ఉపాధ్యాయులు శ్రీ అంబకంటి సతీష్‌కుమార్ గారు సారంగాపూర్ మండల PRTU ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన శుభసందర్భంగా ఇవే మా హార్ధిక శుభాకాంక్షలు

ZPSS సారంగాపూర్

ఎన్. విద్యాసాగర్ PGHM	కె. రవిరాజ్ S.A. (Social)	పి. చంద్రశేఖర్ S.A. Bio Sci
ఎస్. పోశెట్టి S.A. Phy Sci	S. శ్రీనివాసమూర్తి S.A. Tel	అరుణరాణి S.A. Hindi
కె. సాయన్న S.A. Eng	ఎ. సురేఖ PET	జి. వరలక్ష్మి Part Time Instructor
యం. హన్మంతు O.S.	యం. మహేష్ PTWI	

Sreeja Ads, 9849477808

హార్ధిక శుభాకాంక్షలు




శ్రీ అంబకంటి సతీష్‌కుమార్
సారంగపూర్ మండల PRTU ప్రధాన కార్యదర్శి

స్నేహశీలి, కార్యదీక్షాపరులు మా మిత్రులు శ్రీ అంబకంటి సతీష్‌కుమార్ గారు సారంగపూర్ మండల PRTU ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన శుభసందర్భంగా వారికి ఇవే మా హార్ధిక శుభాకాంక్షలు.

జి. భోజన్న, PG HM, & ZPSS బాబాపూర్	S. పుండలిక్‌రావు Rtd. S.A. R/o. గొల్లమాడ
శేక్ హుస్సేన్ S.A. ZPSS బాబాపూర్ PRTU భవన మాజీ అధ్యక్షులు	లక్కడి చంద్రశేఖర్‌రెడ్డి S.A. ZPSS ధని రెడ్డి జాగృతి రాష్ట్ర కార్యదర్శి

Sreeja Ads 98494 77808

హార్ధిక శుభాకాంక్షలు



శ్రీ కొబ్బాయి శంకర్ గారు
PRTU అధ్యక్షులు, సోన్ మండలం

సౌమ్యులు, కార్యదీక్షాపరులు, స్నేహశీలి, మా శ్రేయోభిలాషి శ్రీ కొబ్బాయి శంకర్ గారు సోన్ మండల PRTU అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన శుభవేళ వారికి మా యొక్క హార్ధిక శుభాకాంక్షలు... మీరు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షిస్తూ...

మీ ఆత్మీయ SRK హైస్కూల్ ఉపాధ్యాయ బృందం, నిర్మల్.

ఎ.లింగమూర్తి, హెడ్‌మాస్టర్, H.S.	కె.విజయ్‌కుమార్, కరస్పాండెంట్	ఎన్.ధర్మేంధర్, హెడ్‌మాస్టర్, P.S.
వి.వెంకటరమణ, తెలుగు	ఎ.జగదీశ్వర్, హిందీ	బి.సాయిెంధర్, గణితం
టి.ముత్యం భౌతిక రసాయన శాస్త్రం	జి.మహేష్ జీవశాస్త్రం	ఎస్.దివ్య, సామాన్యశాస్త్రం
జె.సుధీర్ వార్డెన్	జె.రాజేశ్వర్ వార్డెన్	ఎన్.శంకర్ అటెండర్



8వ వర్ధంతి

నీవు అస్తమించి 8 సంవత్సరాలైంది. అయిన ప్రతిదినం, అనుక్షణం నీ రూపం నా హృదయంలో ఇంకా మెదులుతూనే ఉంది. నీవు పంచిన ప్రేమను, చూపిన అనురాగాన్ని, ఆప్యాయతను, నీ జీవిత భాగస్వామిగా గడిపిన క్షణాలను మరువలేకుండా ఒంటరిగా, భారంగా జీవితం గడుపుతున్నాను. పుణ్యస్త్రీవైన నీ ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతున్ని ప్రార్ధిస్తూ...
బాధాతప్తహృదయాలతో...

స్వర్గీయ శ్రీమతి విజయలక్ష్మీ దేశ్‌పాండే
W/o: కిషన్‌రావ్ దేశ్‌పాండే
R/o. వడూర్, మం॥ నేరడిగొండ
మరణం: 28-08-2009

భర్త: కిషన్‌రావ్ దేశ్‌పాండే
P.G.H.M., ZPSS మల్లాపూర్, మం॥ లక్ష్మణచాంద

ఈనాడు/నిర్మల్/8008709962

పంటకోత పద్ధతులపై రైతులకు అవగాహన

లక్ష్మణచాంద, న్యూస్‌టుడే: పంటకోతల సమయంలో రైతుల జాగ్రత్తలు తీసుకోవాలని ఏఈవో ఉమామహేశ్వరి సూచించారు. మండల కేంద్రంలోని మొక్కజొన్న, సోయా తదితర పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. పంటకోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్లుప్తంగా వివరించారు. మండలంలోని గ్రామాలను యూనిట్లుగా ఏర్పాటు చేసి కోత పద్ధతులపై ప్రయోగం చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణచాంద ఎంపీటీసీ సభ్యుడు గంగయ్య, రైతులు పాల్గొన్నారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

EENADU CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కొత్త కాన్సెప్ట్‌తో సొంత ఇల్లు, కారు మరియు జీవితంలో ఆర్థికంగా స్థిరపడాలనుకునే వారికి స్వాగతం ✆ 9063446007/ 9121647479

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ ప్రై॥ ✆ 95818 85278.

HEALTH CARE





JOBS

మీ జిల్లాలోని మా కంపెనీలో జాబ్ చేయుటకు సూ॥వైజర్స్, కం॥ ఆపరేటర్స్, టీం లీడర్స్, ఇంచార్జెస్, రిసెప్షనిస్ట్ కావలెను. జీ: 13,000+OT రూం+మీల్స్ ఫ్రీ. ✆ 7097678969

జీతం: 8000-15000 వరకు ఉచితవసతి భోజనం చదువున్న లేకున్న ఉచిత నర్సింగ్ ట్రైనింగ్ ఇచ్చి స్త్రీ/పులకు నర్సింగ్‌కేర్ జాబ్ చూపించబడును. 9966310431/ 9010137634.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

Book Your 5 Lines Classified Advertisement for
B & W Rs. 175/- Only
Colour Rs. 205/- Only
GST 5% Applicable in Classifieds on any day
For further details Contact:
Adilabad:
99590 97634
99496 14363
80084 99968
80085 13430

మంచిర్యాలలోని బాబా రాందేవ్‌జీ గారి పతంజలి ఆయుర్వేదిక్ షాపులో పని చేయుటకు ఉత్సాహవంతులైన వర్కర్స్ కావలెను. సంప్ర: 96522 27079, 90599 87308.

Wanted to Teach English, Maths and EVS From Classes I-V. Excellent E/M. Echoda. ✆: 9063965600, 9848314747, 9533366100.

మంచిర్యాల కాలేజీ రోడ్ Paradise బేకరి షాపులో పని చేయుటకు వర్కర్ కావలెను. జీతం: 5000/- Time 9 to 8pm. Cell: 91540 76666.

హైదరాబాద్ 5 స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు క్యాటరింగ్‌బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 12,000-14,000/-. రూం+మీల్స్ ఫ్రీ. ✆ 9010365443/ 9550284808.

మీ జిల్లా మండలాల్లో ఉద్యోగం కొరకు 10th, Inter, Deg, ITI (స్త్రీ/పు) కావలెను. జీ: 8-10 వేలు. మీ ఫోన్/పోస్టల్ అడ్రస్ SMS చేయండి. శార్వాణిగ్రూప్స్, wgl. 8008950772.

జగదాంబ హోండ షోరూంలో పనిచేయుటకు Sales Executives-5, Tally Accountent-3, Helper's-5, Sr. Technician's-3, Asst Mechanic-3 అనుభవం కల్గిన వారికి ప్రాధాన్యత, మంచిర్యాల. సెల్: 98491 13133.

DRIVERS

లైఫ్ స్టయిల్ ఫర్నీచర్, కరీంనగర్ గాంధీ రోడ్‌లో పని చేయుటకు Tata Ace, Ashok Layland, Ape ట్రాలీ నడుపుటకు లైసెన్స్ బ్యాడ్జీ కల్గిన వర్కర్ కం డ్రైవర్స్ కావలెను. జీతం: 7000/-, ఉచిత వసతి. సెల్: 99498 63130.

ACCOUNTING

Tally GST Suvidha Providers For GST Registrations And Services - Tally ERP9 Training With GST Implementation - Tally Software Sales Services: Vasishta Solutions Opp: RBHV School Chennur Road, MANCHERIAL Contact: 96523 28568, 70937 24996.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

స్పందించండి.. సమస్యలు తీర్చండి

★ పాలనాధికారికి వినతుల వెల్లువ

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా ఉన్నతాధికారి అయిన పాలనాధికారి సహా ఇతరశాఖల అధికారులంతా అందుబాటులో ఉన్నారు. ఇచ్చిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా వాటిని సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అర్జీదారులు విన్నవిస్తున్నారు. దరఖాస్తులను కేవలం స్వీకరణకే పరిమితం చేయకుండా పరిష్కారం దిశగా చర్యలు చేపడితే ప్రయోజనం కల్గుతుందని వాపోతున్నారు. సోమవారం ప్రజాఫిర్యాదుల విభాగం నేపథ్యంలో జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన అర్జీదారులు తమ ఫిర్యాదులను పాలనాధికారికి అందజేశారు. వివరాలను అడిగి తెలుసుకున్న పాలనాధికారి ఇలంబరిది వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు. ఫిర్యాదుల విభాగానికి వచ్చిన పలు దరఖాస్తులను పరిశీలిస్తే..

న్యాయవిచారణ చేపట్టాలి - ఐక్య కార్యాచరణ సమితి

పంచాయతీరాజ్ విభాగంలో ఏఈగా పనిచేస్తూ ఇటీవల బలవన్మరణానికి పాల్పడిన దేవి శ్రీకాంత్ మృతిపై న్యాయ విచారణ చేపట్టాలని కోరుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పింఛనర్ల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. నాణ్యత నియంత్రణ విభాగంలో పనిచేస్తున్న ఈయన ఉన్నతవిద్య పూర్తిచేశారని, ఇటీవలే వివాహం జరిగిందని పేర్కొన్నారు. అయితే ఉన్నతాధికారుల వేధింపులు భరించలేక ఆత్మహత్యకు పాల్పడటం దారుణమన్నారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులైన అధికారులను శిక్షించాలని డిమాండ్‌చేశారు. అలాగే బాధిత కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకోవాలన్నారు.



ఐకాస నాయకులు



ఖానాపూర్ వాసులు

వైద్యుని కొనసాగించాలి - ఖానాపూర్‌వాసులు

అయ్యా, మేమంతా ఖానాపూర్ గ్రామస్థులం. మా గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యునిగా సేవలందిస్తున్న ప్రశాంత్‌వాగ్మారేను ఎప్పటిలాగే అక్కడే కొనసాగించాలి. యేడాది క్రితం గ్రామీణసేవలో భాగంగా ఆయన ఇక్కడ నియమితులయ్యారు. విధినిర్వహణలో చేరినప్పటి నుంచి ప్రజలకు అమూల్యమైన సేవలందించారు. సేవా సమయం ముగియడంతో ఆయనను ఆసుపత్రి నుంచి రిలీవ్‌చేశారు. ప్రజల అభీష్టాన్ని గుర్తించి వైద్యుని ఎప్పటిలాగే కొనసాగించాలి.

వైద్యఖాళీలు భర్తీచేయాలి - పారామెడికల్ అభ్యర్థులు

మేమంతా హెల్త్‌అసిస్టెంట్ డిప్లొమా కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులం. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందినవారం. వ్యాధుల నివారణను దృష్టిలో ఉంచుకొని గతంలో పారామెడికల్ కళాశాలలను ప్రత్యేకంగా ప్రారంభించారు. భారీగా ఉద్యోగాలు భర్తీచేయాలన్న కారణంతో ఆరోగ్య సహాయకుల డిప్లొమా కోర్సును ప్రవేశపెట్టారు. ఎంతో ఆశతో ఈ కోర్సును పూర్తిచేసినప్పటికీ ఖాళీలను భర్తీచేయడంలో ప్రభుత్వం తాత్సారం చేస్తోంది. దీనివల్ల చాలామంది నిరుద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి స్థానికంగా వైద్యశాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీచేసేలా చర్యలు చేపట్టాలి.



పారామెడికల్ అభ్యర్థులు



గంజాల్ గ్రామస్థులు

లబ్ధిదారులకు న్యాయంచేయాలి: - గంజాల్ గ్రామస్థులు

మేం గంజాల్ గ్రామానికి చెందినవారం. ప్రభుత్వం పేద కుటుంబాలకు నీడ కల్పించడానికి రెండుపడకగదుల ఇళ్ల నిర్మాణం చేపడుతోంది. సోన్ మండలం గంజాల్ గ్రామంలోనూ ఇదేతరహాలో 42 ఇళ్లను నిర్మించడానికి ఇదివరకే ప్రతిపాదనలు సిద్ధంచేశారు. అయితే ఇళ్లనిర్మాణానికి ఎంపికచేసిన స్థలం వద్ద రైస్‌మిల్ ఉంది. భవిష్యత్తులో సమీపంలో నివాసితులకు ఇబ్బందులు ఏర్పడే ప్రమాదముంది. అందువల్ల ఎవరికీ ఆటంకం కల్గకుండా లబ్ధిదారులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. అన్నివిధాలా బాగున్న స్థలంలో ఇళ్లనిర్మాణం చేపట్టాలి.

అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు

జిల్లా పాలనాధికారి ఇలంబరిది

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: సమస్యలపై ప్రజలు అందించే అర్జీలను పరిష్కరించడంలో అధికారులు అలసత్వం వహించొద్దని జిల్లా పాలనాధికారి ఇలంబరిది సూచించారు. స్థానిక పాలనాప్రాంగణం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అధికారులతో మాట్లాడారు. వచ్చిన ప్రతీ అర్జీని పరిశీలించాలని, వాటికి సంబంధించిన పూర్తి సమాచారం సంబంధిత అధికారులు అర్జీదారునికి చెప్పగలిగేలా సిద్ధమవ్వాలన్నారు. వివిధ ప్రభుత్వపథకాలపై వచ్చే దరఖాస్తులను తనిఖీచేసి అర్హులెవరు, అనర్హులెవరో స్పష్టంచేయాలన్నారు. అర్హులైనవారికి సంక్షేమఫలాలు అందేలా చూడాలని పేర్కొన్నారు. అనంతరం అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలంటూ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సమావేశంలో సంయుక్త పాలనాధికారి సి.హెచ్.శివలింగయ్య, డీఆర్వో నగేశ్, ఆర్డీఓ ప్రసూనాంబ, డీపీఓ గంగారాం, డీఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఈఓ ప్రణీత తదితరులు పాల్గొన్నారు.



సమస్యను తెలుసుకుంటున్న పాలనాధికారి ఇలంబరిది

సంఘ వ్యతిరేక చర్యలు కనిపిస్తే సమాచారమివ్వండి

జిల్లా పోలీసు అధికారి విష్ణు వారియర్

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో ఎప్పుడైనా, ఎక్కడైనా సంఘ వ్యతిరేక చర్యలు కనిపిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే తమకు సమాచారం అందివ్వాలని జిల్లా పోలీసు అధికారి విష్ణు వారియర్ అన్నారు. జిల్లాకేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన నలుగురు అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులకు సూచించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వాట్సాప్ నెంబరు 83339 86939 అందుబాటులోకి తీసుకొచ్చామని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అదే సమయంలో పోలీసులకు ఇబ్బంది కల్గించేలా దుర్వినియోగానికి పాల్పడొద్దని కోరారు. సమస్యలతో ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వస్తే సత్వరమే స్పందించి వారిని ఆదుకోవాలన్నారు.



పోలీసు అధికారికి సమస్యను వివరిస్తున్న బాధితులు

క్రీడా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

భైంసా, న్యూస్‌టుడే: క్రీడా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ఆటలపోటీల సమాఖ్య(ఎస్‌జీఎఫ్) కార్యదర్శి నవేఖాన్, పెటా అధ్యక్షుడు సుభాష్‌లు అన్నారు. భైంసా పట్టణంలోని వేదం తపోవన్ పాఠశాల ఆవరణలో సోమవారం జిల్లా ఆటల పోటీలను వారు ప్రారంభించారు. విద్యార్థులను పరిచయం చేసుకుని క్రికెట్, క్యారం, చెస్, కుస్తీ పోటీల్లో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 300మంది విద్యార్థులో పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులకు ఆటలు ఎంతో ఉపయుక్తమన్నారు. మానసిక, శారీరక వికాానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. ఆటల్లో ఓటమి గెలుపులు విద్యార్థులకు జీవితంలో మెట్లుగా ఉపయోగపడాయని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన పోటీతత్వం అలవడి విజయం కోసం అహర్నిశలు కృషి చేయవచ్చన్నారు. వేదం పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి, వివిధ పాఠశాలల విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జిల్లా క్రీడా పోటీలకు వివిధ పాఠశాలల నుంచి తరలి వస్తున్న విద్యార్థులు

లక్ష్మణచాంద: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని మల్లాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సోమవారం క్రీడలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా హాకీ ఆడుతూ ఉత్సాహంగా గడిపారు. పాఠశాల నుంచి జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో హాకీలో ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. చదువుతోపాటు క్రీడలతో తమ ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిషన్‌రావు, పీఈటీ షబ్బీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మల్లాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను పరిచయం చేసుకుంటున్న ప్రధానోపాధ్యాయుడు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

నజరానా నిధులు.. నగుబాటు పనులు..!



ఆశలు తలకిందులు..!

గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం చేసుకుంటే పోత్సాహక నిధులు మంజూరై గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని కాంక్షించారు. ఆ దిశగా అడుగులు వేసి సఫలమయ్యారు మామడ మండలంలోని అనంతపేట్ గ్రామస్థులు. గ్రామ పంచాయతీలో సర్పంచితోపాటు అన్ని వార్డులు ఏకగ్రీవమవగా ఒక వార్డుకు ఎస్సీ రిజర్వేషన్ వచ్చింది. ఆ సామాజిక వర్గానికి చెందిన వారు లేకపోవడంతో ఎన్నిక నిర్వహించలేకపోయారు. అయితే ఏకగ్రీవ పంచాయతీలన్నింటికీ పోత్సాహక నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం అనంతపేట గ్రామానికి నిధులు కేటాయించలేదు. లేని సామాజిక వర్గానికి రిజర్వేషన్ కల్పించిన అధికార యంత్రాంగం తీరుతో గ్రామానికి తీరని అన్యాయం జరిగింది. ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఇరుకు గదిలో కొనసాగుతుండగా గ్రామంలోని రహదారులు, మురికి కాల్వలు అధ్వానంగా మారాయి. ప్రభుత్వం దృష్టి సారించి నిధులు మంజూరయ్యేలా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

(మొదటిపేజీ తరువాయి) అవి నాణ్యంగా చేపడతారన్న భరోసా కలుగడం లేదు. హడావిడి పనులు కానిచ్చేసి అయినకాడికి దండుకునే యోచనలో ఉన్నట్లు కనిపిస్తోంది.

పర్యవేక్షణ లోపం..

పంచాయతీలను ఏకగ్రీవం చేసుకుంటే ప్రత్యేకంగా ప్రోత్సాహక నిధులు మంజూరవుతాయన్న లక్ష్యంతో అధిక సంఖ్యలో ఏకగ్రీవానికే మొగ్గుచూపారు. అనుకున్నట్లుగానే ప్రభుత్వం ఏకగ్రీవమైన పంచాయతీలకు సాధారణ నిధులతోపాటు నజరాన నిధులు విడుదల చేసింది. సీసీ రహదారులు, మురుగు కాల్వలు, కల్వర్టుల నిర్మాణ పనులు చేపడుతున్నారు. పనులు నాణ్యత ప్రమాణాల మేరకు అధికారుల పర్యవేక్షణలో చేపట్టాలి. పనులు జరిగే చోట సహాయక అభియంత, పని పర్యవేక్షకుడు, పంచాయతీ కార్యదర్శి తప్పనిసరిగా ఉండాలి. పనులు చేపడుతున్న తీరు చూస్తే ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా మారింది. స్థానిక ప్రజాప్రతినిధులు గంపగుత్తకు పనులను అప్పగించి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో అధికారుల పర్యవేక్షణ కొరవడి పనులు నాసిరకంగా సాగుతున్నాయి. ఏళ్ల తరబడి నాణ్యంగా ఉండాల్సిన రహదారులు అప్పుడే నెర్రెలిచ్చి నాణ్యతను వెక్కిరిస్తున్నాయి. పలు గ్రామాల్లో గ్రామస్థులందరితో చర్చించి ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టారు. మరి కొందరు మాత్రం తమకు అనుకూలమైన ప్రదేశాలను గుర్తించి పనులు చేపట్టారనే విమర్శలున్నాయి.

ఇక్కట్లు తొలగాయి: లింగాల భోజన్న, సుంక్లి



నూతనంగా ఏర్పడిన కాలనీలో రహదారులు లేక ఇబ్బందులు పడేవాళ్లం. వర్షాకాలంలో బయటకు వెళ్లాలంటే కష్టంగా ఉండేది. ఏకగ్రీవ నిధులు మంజూరవడంతో సీసీ రహదారులు నిర్మించారు. దీంతో ఇన్నాళ్ల ఇక్కట్లు తొలగాయి.

మురుగు నీటితో అవస్థలు..: పెద్దొళ్ల ముత్యం, సుంక్లి



ప్రభుత్వం నూతన కాలనీలు ఏర్పాటు చేసి ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో ఇళ్లు కట్టుకున్నాం. ఇటీవల ఏకగ్రీవ నిధులతో సీసీ రహదారులు నిర్మించారు. కాల్వలు నిర్మించకపోవడంతో మురికి నీరు వెళ్లే మార్గం లేక ఇబ్బందులు పడుతున్నాం. సీసీ రహదారితో పాటు మురికి కాల్వలు నిర్మించి ఉంటే అవస్థలు తొలగేవి.

ఈఓపీఆర్డీలే బాధ్యత వహించాలి..

- గంగాధర్, జిల్లా పంచాయతీ అధికారి

ఏకగ్రీవ పంచాయతీల నిధులకు సంబంధించిన అభివృద్ధి పనులు ఆయా మండలాల ఈఓపీఆర్డీల పరిధిలో ఉంటాయి. వాటిని సంబంధిత అధికారులే పర్యవేక్షించాలి. ఏకగ్రీవ పంచాయతీల్లో ప్రజల ఆమోదంతో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలి. పనులను నాసిరకంగా చేపడితే ఉన్నతాధికారులకు నివేదిస్తాం.



ఈ చిత్రం మండలంలోని సుంక్లి గ్రామంలోనివి. మొదటిది ఇరుకైన సందులో నూతనంగా సీసీ రహదారి నిర్మించినది. ఈ రహదారి గుండా కనీసం ఎడ్ల బండి సైతం వెళ్లలేని పరిస్థితి. రెండోది ఇందిరమ్మ కాలనీలోని విశాలమైన రహదారి కాలనీ ఏర్పడినప్పటి నుంచి సీసీ నిర్మించకపోవడంతో మురికి నీరు రహదారిపై ప్రవహిస్తోంది. ఏకగ్రీవ నిధులు మంజూరైతే సీసీ రహదారి నిర్మిస్తారన్న కాలనీవాసుల ఆశలు నెరవేరలేదు. విశాలమైన రహదారిని సీసీ రహదారిగా మార్చాల్సిన స్థానిక ప్రజాప్రతినిధులు ఇష్టారాజ్యంగా పనులు చేపట్టడంతో అభివృద్ధి లక్ష్యం నీరుగారి కాలనీవాసుల ఇక్కట్లు మాత్రం తొలగలేదు. మరో నూతన కాలనీలో సీసీ రహదారులు నిర్మించినప్పటికీ మురికి కాల్వలు నిర్మించకపోవడంతో మురికి నీరు పోయేందుకు వీలులేకుండా ఉంది.

‘కడియం’ను కదిలించేనా..!

(మొదటిపేజీ తరువాయి) పాఠశాలల్లో నీటి వసతులు లేవు. అయితే ఆయా పాఠశాలల్లో బోర్లు వేశారు. కొన్ని పాఠశాలల్లో చిన్న చిన్న మరమ్మతులు చేయని కారణంగా నీటి కోసం విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మరి కొన్ని పాఠశాలల్లో బోర్లలో నీరున్నా.. ట్యాంకుల నిర్మాణం లేక నీరందడం లేదు. ఇంకొన్ని పాఠశాలల్లో నీటి కోసం బోర్లు తవ్వించలేదు. ఇలా పాఠశాలల్లో నీటి సమస్యలు తీర్చాల్సిన అవసరం ఉంది.

మరుగుదొడ్లు, మూత్రశాలల్లేక ఇక్కట్లు..

జిల్లాలోని 724 ప్రభుత్వ పాఠశాలల్లో 216 పాఠశాల్లో మరుగుదొడ్లు లేవంటే అతిశయోక్తి కాదు. స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాలలో మరుగుదొడ్డి, మూత్రశాలలు నిర్మించాల్సి ఉన్నా.. ఇక్కడ మాత్రం అధికారులు దృష్టి సారించడం లేదు. అన్ని పాఠశాలల్లో 3,097 మరుగుదొడ్లు నిర్మించాల్సిన అవసరం ఉంది. ఇందులో 51 శాతం అంటే 1591 మాత్రమే ఉన్నాయి. మిగితా 49 శాతం మరుగుదొడ్ల నిర్మాణాలు జరగలేదు. 30 శాతం పాఠశాలల్లో మూత్రశాలల నిర్మాణాల్లేవు. దీంతో ఒంటి, రెండికి ఇళ్లల్లోకి వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.



ఈ చిత్రంలో ఉన్న పాఠశాల ఎక్కడో మారుమూల గ్రామంలో ఉందంటే తప్పులో కాలేసినట్లే.. జిల్లా కేంద్రం నడిబొడ్డున.. పాలనాధికారి కార్యాలయానికి కిలోమీటరు దూరంలో ఉంది.. ఈ కస్బా ఉన్నత పాఠశాల. ఇక్కడ ఎంతో మంది విద్యాభ్యాసం చేసి ఉన్నత స్థానాల్లో ఉన్నారు. నాలుగైదేళ్ల క్రితం వరకు 500 మంది విద్యార్థులతో సందడి ఉండేది. ఈ పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతూ ఉంది. ప్రస్తుతం 220 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. బాలబాలికల కలిసి చదువుతున్న ఈ పాఠశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలు లేవంటే అతిశయోక్తి కాదు. మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించాలని రెండుమూడేళ్లుగా అధికారులకు విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదు. బాలికలు, మహిళా ఉపాధ్యాయులు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంచినీటి సౌకర్యం ఉండదు. మధ్యాహ్న భోజనం వంట చేయడానికి షెడ్డు లేదు. చెత్తాచెదారం మధ్య అసౌకర్యాలతో విద్యాబోధన జరుగుతోంది. పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఉన్నతాధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదంటూ వాపోతున్నారు.

ప్రహరీలు లేవు..

జిల్లాలోని 20 శాతం ప్రాథమిక పాఠశాలలకు ప్రహరీలు లేవు. ఉదాహరణకు మామడ మండలం కమల్‌కోట్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో వంద మందికిపైగా విద్యార్థులు చదువుతున్నారు. వీరంతా పదేళ్లలోపు వారే ఉండటం.. ఈ పాఠశాలకు ప్రహరి లేకపోవడంతో జంతువులు పాఠశాల ఆవరణలోకి వస్తున్నాయి. ఇలాంటి పాఠశాలలు జిల్లాలోని కుభీరు, తానూరు, కుంటాల, భైంసా, కడెం, ఖానాపూర్, పెంబి మండలాల్లో ఉన్నాయి.

‘పొగ’చూరుతోంది..

అన్ని పాఠశాలల్లో వంట షెడ్డులు నిర్మిస్తాం.. మధ్యాహ్న భోజన నిర్వహకుల ఇబ్బందులు తీరుస్తాం.. అంటూ పాలకులు, అధికారులు చెప్పిన మాటల నీట మూటలుగా మిగిలుతున్నాయి. జిల్లాలోని 724 పాఠశాలల్లో 496 పాఠశాలల్లో వంటషెడ్డు లేదంటే అతిశయోక్తి కాదు. ఏడాది నుంచి వంటషెడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయి. వెంటనే పనులు పూర్తి చేయిస్తామని ప్రకటిస్తున్నా.. ఇప్పటికీ ఆ ప్రక్రియ టెండరు దశలోనే ఉండటం గమనార్హం.

వెక్కిరిస్తున్న ఖాళీలు..

కొత్త జిల్లాలు ఏర్పడటంతో విద్యావ్యవస్థ బలోపేతం అవుతుందని భావించారు. ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ అవుతాయని ఆశించారు. అయితే ఇప్పటికీ ఒక్క పోస్టు కూడా భర్తీ కాకపోవడంతో నిబంధనలకు విరుద్ధంగా పనులు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. జిల్లా విద్యాధికారి కార్యాలయంలో కొంతమంది ఉపాధ్యాయులు డిప్యుటేషన్లపై విధులు నిర్వర్తిసున్నారు. జిల్లాలోని 19 మండలాల్లోనూ ఇన్‌ఛార్జి ఎంఈవోలే ఉన్నారు.



ఈ చిత్రం దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల. ఇందులో దాదాపు 200 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. ఈ పాఠశాల శిథిలావస్థకు చేరింది. చిన్నపాటి వర్షం కురిస్తే ఆ రోజు పాఠశాలకు సెలవు ప్రకటించాల్సిందే. తరగతి గదుల్లో వర్షంనీరు చేరుతుండటంతో చదవులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. పక్కనే చెరువు ఉండటం.. ఆ చెరువులోనే చెత్తాచెదారాన్ని వేయడం వల్ల దుర్వాసన వస్తుండటంతో చదువులు జరగడం లేదు. సౌకర్యాలు లేకపోవడంలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంది. ఇక్కడ వంట షెడ్డు లేకపోవడంతో ఆరుబయట మధ్యాహ్న భోజనం వంట చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

హోమియో వైద్యం.. ఎందుకింత దైన్యం..!!

(మొదటిపేజీ తరువాయి) ఆసుపత్రుల్లోనూ వైద్యుల కొరత, సిబ్బంది సమస్య నెలకొంది. ఇద్దరు వైద్యులుంటే వారికీ పక్కజిల్లాల్లో అదనపు బాధ్యతలు అప్పగించారు. అన్ని వైద్యశాలల్లో వైద్యుల పోస్టులు భర్తీ చేసేందుకు జిల్లా ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలి.



బాసరలోని హోమియో వైద్యశాల

పొన్కల్ ఆసుపత్రిలో అటెండరే అన్నీ...

మామడ మండలం పొన్కల్ గ్రామంలో 1987 సంవత్సరంలోనే ప్రభుత్వ హోమియో వైద్యశాలను ఏర్పాటు చేశారు. కొద్ది రోజులు ఒకరిద్దరు వైద్యులు అడపాదడపా వచ్చి పని చేశారు. మార్చి 2014 నుంచి ఇక్కడి వైద్యాధికారి స్థానం ఖాళీగా ఉంది. కనీసం మందులు ఇచ్చేందుకు ఫార్మాసిస్టు(ఇది వరకు కాంపౌండరు అనే వారు..ఇటీవలే పేరు మారుస్తూ ఉత్తర్వులు వచ్చాయి) సైతం లేరు. ఆ పోస్టు సంవత్సరాలుగా భర్తీ కావట్లేదు. ఆ ఆసుపత్రిలో ఉన్నదల్లా అటెండరు ఒక్కడే. నిత్యం ఆయన ఉదయం వచ్చి తాళం తీసి కూర్చుంటాడు. గ్రామస్థులెవరైనా వస్తే మాత్రలున్నా ఇచ్చేందుకు ఆయనకు అధికారం ఉండదు. ఆయనకున్న పరిజ్ఞానం మేరకు చిన్నాచితకా సమస్యలకు మందులివ్వచ్చు. కానీ ఏదైనా జరిగితే ఇబ్బంది అని ఆయన సాహసం చేయడు. గాయాలైతే మందు మాత్రం పెడతాడు. కీళ్ల నొప్పులు ఇతర బాహ్య సమస్యలకు ఆయింట్‌మెంట్ మాత్రమే రాస్తాడు. ఏళ్లుగా ఇలానే గడిచి పోతోంది. ఉన్నతాధికారులు వచ్చిన ప్రతిసారీ గ్రామస్థులు వినతి పత్రం ఇచ్చినా ఎలాంటి ఫలితం కనిపించట్లేదు. అన్ని ఆసుపత్రులకు పంపించినట్లే మూన్నాలుగు నెలలకోసారి ఏవేవో మందులు వస్తాయి. అవి అలానే సీసాల్లో నిల్వ ఉండి పోతాయి. వైద్యశాల నిర్వహిస్తున్న భవనం సైతం సొంతానిది కాదు. ఆరోగ్య ఉపకేంద్రంలో ఒక గదిని తాత్కాలికంగా ఉపయోగించుకుంటున్నారు.



పొన్కల్‌లో చికిత్సకు వచ్చిన వ్యక్తికి మందు రాస్తున్న అటెండరు

బాసర వైద్యుడికి కామారెడ్డిలో అదనపు బాధ్యతలు..

బాసర హోమియోవైద్యశాలలో పనిచేస్తున్న వైద్యుడు రవీందర్‌రెడ్డికీ కామారెడ్డిలో అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆయన సోమ, మంగళ, బుధ వారాల్లో బాసరలో విధులు నిర్వర్తిస్తే గురు, శుక్ర, శని వారాల్లో కామారెడ్డిలో పనిచేయాల్సి ఉంటుంది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసరకు ఎందరో యాత్రికులొస్తారు. గ్రామంలోనూ చాలా మంది హోమియో వైద్యశాలకు వస్తుంటారు. ఇక్కడ పూర్తి స్థాయిలో వైద్యుడు అందుబాటులో ఉండాల్సిన అవసరముంది. అయినా వైద్యన్ని మూడు రోజులకే పరిమితం చేయడం శోచనీయం. ఇదే వైద్యునికి ఇంకో ఒకట్రెండు రోజులు ఇతర ఆసుపత్రికి పంపించే ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం. అక్కడ ఫార్మాసిస్టు పోస్టు భర్తీ చేయాల్సి ఉంది.

దేగాంలోనూ దయనీయమే..

భైంసా మండలం దేగాం గ్రామంలోనూ హోమియో వైద్యశాల ఉంది. పన్నెండేళ్లుగా అక్కడా వైద్యుని పోస్టు ఖాళీగానే ఉంది. ఫార్మాసిస్టు, అటెండరుతో నెట్టుకొస్తున్నారు. ఆసుపత్రి భవనం శిథిలమైంది. నూతన భవన నిర్మాణం పనులు ఇటీవలే ప్రారంభించారు. ప్రస్తుతం పాత పంచాయతీ కార్యాలయంలో దీనిని కొనసాగిస్తున్నారు. అక్కడ ఎలాంటి సౌకర్యాలు లేవు. శిథిలావస్థలో ఉన్న ఆ ఇరుకు భవనంలో హోమియోవైద్యశాలతో పాటు ఆరోగ్య ఉపకేంద్రం, సాక్షర భారత్ కేంద్రం నిర్వహిస్తున్నారు. ఇబ్బందికర పరిస్థితిలో దాంట్లో నడపుతున్నారు. ఎక్కడా లేని హోమియో ఆసుపత్రి తమ ఊళ్లో ఉందన్న సంతోషమే కానీ డాక్టరే లేడు అని దేగాం వాసులు తరచూ అంటుంటారు. చికిత్స కోసం ఎప్పుడైనా గ్రామస్థులు ఊళ్లోని వైద్యశాలకు వెళ్తే ఫార్మాసిస్టే పరీక్షించాలి. మందులు పంపిణీ చేయాలి.

రాం రాం సా... ...పధారోసా.
పాఠశాల విద్యార్థులకు పిక్నిక్ ప్యాకేజీ
వేళలు: ఉ. 10.30 గం. ల నుండి సా. 4.30 గం. ల వరకు
లంచ్- రూ. 225/- ఒక్కొక్కరికి. (4 నుండి 10వ తరగతి వరకు)
లంచ్- రూ. 150/- ఒక్కొక్కరికి. (నర్సరి నుండి 3వ తరగతి వరకు)
రాజస్థానీ సాంస్కృతిక కార్యక్రమాలను, ఇండోర్ & అవుట్‌డోర్, అడ్వెంచరస్ ఆటలను & లంచ్‌ను ఆస్వాదించండి.
ధోలా-రి-ధని రాజస్థానీ థీమ్ విలేజ్/రిసార్ట్
సుందరం -87908 34529, చక్రపాణి-83745 03366.
రిసార్ట్: కొంపల్లి గ్రామం, మేడ్చల్ రోడ్, సికింద్రాబాద్.
ఫోన్ నెం. : 08418 233001.
Website: www.dholaridhani.com, email: mail2dholaridhani@gmail.com

క్రీడా వేదిక.. విజయగీతిక!

● ఆటల్లో వెలుగంగా... జిల్లా మురవంగా..

● అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు..



మంచిర్యాలక్రీడావిభాగం, న్యూస్‌టుడే

'ఓ విద్యార్థి పరీక్షలో విఫలమైతే మానసికంగా కుంగిపోతాడు.. ఆటగాడు తన మ్యాచ్‌లో ఓటమి చెందితే బాధపడతాడు...కానీ మరుక్షణమే తదుపరి పోరులో గెలుపు కోసం తీవ్రంగా శ్రమించి విజయాన్ని అందుకుంటాడు.. అదే క్రీడాస్ఫూర్తి. క్రీడలో ఉన్న శక్తి.' దీన్ని విద్యార్థులే కాదు అందరూ అందిపుచ్చుకోవాలి.. పాఠశాలలో తరగతి గదులు ఎంత ముఖ్యమో, క్రీడలకు మైదానాలు అంతే ముఖ్యం. ఉపాధ్యాయుల వంటి శిక్షకులు, సరైన వసతులు లేకున్నా ఉమ్మడి జిల్లా క్రీడాకారులు క్రీడల్లో తారాజువ్వల్లా వెలుగుతున్నారు. నగరాలకు చెందిన క్రీడాకారులే అంతర్జాతీయ, జాతీయస్థాయిలో రాణిస్తారంటే పొరపాటే. పట్టణాలు, గ్రామీణస్థాయి ఆటగాళ్లు సైతం రాణించగలరని జిల్లాకు చెందిన మట్టిలోని మాణిక్యాలు నిరూపించారు. ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ క్రీడల్లో రాణిస్తూ జిల్లాకు వన్నె తెస్తున్న క్రీడాకారుల గురించి 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..

తొమ్మిదేళ్ల కల.. నెరవేరిన వేళ



దక్షిణకొరియాలో కాంస్యం సాధించి దేశ పతాకంతో శ్రీనివాస్



తొమ్మిదేళ్ల శ్రమ, రూ.లక్షల ఖర్చు, నిరంతర కఠోర సాధన వెరసి అంతర్జాతీయస్థాయిలో దేశానికి పతకం సాధించిపెట్టారు మంచిర్యాల పట్టణానికి చెందిన గోపు శ్రీనివాస్. గత నెలలో జరిగిన ఆలిండియా దేహదారుఢ్య పోటీల్లో మూడో స్థానం సాధించి కాంస్య పతకం పొందారు. అదే ఉత్సాహంతో ఈనెల 20 నుంచి 26 వరకు దక్షిణ కొరియాలో జరిగిన ఆసియాస్థాయి దేహదారుఢ్య పోటీల్లో 70 కిలోల విభాగంలో దేశానికి ప్రాతినిధ్యం వహించి కాంస్య పతకం పొంది విదేశీగడ్డపై భారతదేశ త్రివర్ణపతకాన్ని సగౌరవంగా ఎగిరేశారు.

మంచిర్యాల పట్టణంలోని గోపాల్‌వాడకు చెందిన గోపు శ్రీనివాస్ మొదటిసారి 2009లో మిస్టర్ ఆదిలాబాద్‌గా ఎంపికై తన విజయపరంపరను కొనసాగించారు. నిరంతర సాధన, మాంసాహారాలతో కూడిన భోజనానికి రూ.లక్షల్లో ఖర్చు అయ్యేది. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ శ్రీనివాస్ సోదరుడు, కుటుంబసభ్యులతో పాటు దాతలు అందించిన సహకారంతో అంతర్జాతీయ స్థాయిలో పతకాల పంట పండిస్తున్నారు.

బాక్సింగ్, తైక్వాండో వంటి క్రీడల వైపు అబ్బాయిలే మొగ్గు చూపని రోజుల్లో అమ్మాయిలు వీటివైపు దృష్టి సారించారు. అసాధ్యం సుసాధ్యమేనని మంచిర్యాల పట్టణానికి చెందిన పూజ, శ్రీజ నిరూపిస్తున్నారు. భారతక్రీడాకారిణులు సింధు, సైనా, రితిక, గీత, బబితలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుతున్నారు.

రింగ్‌లోకి దిగితే పతకాలే..



మంచిర్యాల పట్టణంలోని ఆయుర్వేద వైద్యుడు హర్షన్ బిస్వాస్, పుష్ప బిస్వాస్ కుమార్తె పూజ బిస్వాస్. స్థానిక ట్రినిటీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పూజ 2015లో బాక్సింగ్‌లో ఆరంగేట్రం చేసింది. శిక్షకుడు మోహన్‌రెడ్డి మెలకువలు, పూజ కఠోర శ్రమ తోడై తక్కువ సమయంలోనే జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో విజయాలను సొంతం చేసుకుంది. బాక్సింగ్‌లో ఇండియా తరఫున ప్రాతినిధ్యం వహించాలని తన లక్ష్యమంటోంది పూజ.

సాధించిన విజయాలు..

- మే 2016లో హర్యానాలో జరిగిన 3వ జాతీయ గ్రామీణ ఛాంపియన్ షిప్ పోటీల్లో సబ్ జూనియర్ విభాగంలో బంగారు పతకం.
- 2016 డిసెంబర్‌లో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది.
- 2017 జనవరి 16,17 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారుపతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. జనవరి 21 నుంచి 25వరకు అస్సాంలో జరిగిన పోటీలకు ప్రాతినిధ్యం వహించింది.

మూడడుగుల బుల్లెట్టు



కరెంట్ తీగ చూడటానికి నాలా సన్నగా ఉన్నా ముట్టుకుంటే కరెంట్ షాక్ కొడుతుంది. తనతో తలపడిన ప్రత్యర్థిని చిత్తుచేయటంలో ఈ చిన్నారి దిట్ట. మంచిర్యాలలోని కార్మెల్ వెంకటేష్, లత కూతురు శ్రీజ. 5వ తరగతి చదువుతోంది. గత రెండేళ్లలో ఈ చిన్నారి పాల్గొన్న ప్రతి పోటీలో బహుమతి సాధించింది. తైక్వాండోతో పాటు యోగాలోనూ ప్రావీణ్యం చూపుతోంది.

పతకాల వివరాలు..

2015 అక్టోబరులో పుట్టపర్తిలో జరిగిన సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో మొదటిస్థానంలో నిలిచి నవంబర్‌లో బిలాస్‌పూర్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో వెండి పతకం సాధించింది.

- 2016, సెప్టెంబరులో కోల్‌కతాలో జరిగిన జాతీయస్థాయి యోగా పోటీల్లో సబ్‌జూనియర్ స్థాయిలో బంగారు పతకం.
- 2017 ఏప్రిల్‌లో కేరళలో జరిగిన జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్ పోటీల్లో బంగారు పతకం సాధించింది.
- 2017 జులై 30న హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో బంగారు పతకం సాధించింది.

మట్టిలో మాణిక్యం



భూరద జిల్లాలో విజయం సాధించడం సాధారణం. అథ్లెటిక్స్ వంటి విభాగంలో జాతీయస్థాయిలో పతకాలు సాధించడం అసాధారణం. [illegible] పోటీ ఉంటున్న ఈ రోజుల్లో వందలాది మంది కంటే ముందుగా పరుగుతీసి పతకాలతో మెరుస్తున్న మట్టిలో మాణిక్యం సీపతి సుజాత. దండేపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన సీపతి రాజన్న, మల్లవ్వల కుమార్తె సుజాత పాఠశాలస్థాయిలో ఆటల్లో ప్రతిభ కనబరిచింది. [illegible] గమనించిన ఉపాధ్యాయులు నెల్లి సత్యనారాయణ అందించిన ప్రోత్సాహంతో సుజాత తిరుపతిలోని క్రీడాపాఠశాలలో ప్రవేశం పొందింది. చదువుతో పాటు ఆటలను కొనసాగించిన సుజాత రాష్ట్ర, జాతీయస్థాయిలో పతకాలు సాధించింది. ప్రస్తుతం డిగ్రీ చదువుతున్న సుజాత హైదరాబాద్‌లోని శాప్‌లో శిక్షణ పొందుతోంది. జిమ్నాస్టిక్స్, పరుగు, లాంగ్‌జంప్ విభాగాల్లో పలు సంఖ్యలో పతకాలు పొందింది.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

వరాల తెలుగు.. జగమంతా వెలుగు



● ఎక్కడున్నా మాతృభాష మరువని జిల్లావాసులు
● సామాజిక మాధ్యమాల్లోనూ ప్రాధాన్యం
● నేడు తెలుగుభాషా దినోత్సవం

ఏసీసీ(మంచిర్యాల), న్యూస్‌టుడే


తెలుగు భాష తియ్యదనం.. తెలుగుజాతి గొప్పతనం తెలుసుకున్న వాళ్లకి తెలుగే ఒక మూలధనం అని ఓ సినీ రచయిత అన్నారు. మనసులోని భావాలను ఇతరులతో పంచుకోవాలన్నా, కష్ట సుఖాలను అర్థం చేసుకోవాలన్నా అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నా అది కేవలం మాతృభాషలోనే సాధ్యం. అలనాడు 'దేశభాషలందు తెలుగు లెస్స' అని రాయలవారు చెప్పిన మాట అక్షర సత్యం. ప్రపంచంలో తెలుగులో మాట్లాడేవారు కోట్లల్లో ఉన్నారు. విదేశాల్లో స్థిరపడినవారు కొందరు మాతృభాషపై మమకారాన్ని వీడకుండా వారి పిల్లలకు సైతం తెలుగును నేర్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. మరోవైపు ఆంగ్లమాధ్యమంలో విద్యను అభ్యసిస్తున్న మాతృభాషపై మమకారాన్ని చూపిస్తున్న విద్యార్థులు మరికొందరు. సాహితీసంస్థలు, భాషా సంఘాలు, కవులు భాషాభిమానాన్ని చాటుతూ అందరికీ స్ఫూర్తినిస్తున్నవారు ఇంకొందరు. జిల్లాకు చెందిన విద్యార్థులు, విదేశాల్లో స్థిరపడిన వారు, మాతృభాషను సంరక్షిస్తున్నవారి గురించి మంగళవారం తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం....



మనసులోని భావాలను సంఘర్షణను ఒకరినొకరం భావపూర్తిగా అర్థం చేసుకోవడం అనేది కేవలం మాట్లాడితేనే అర్థమవుతుంది. మాతృభాష ఆనవాళ్లు కనమరుగవుతాయని భావిస్తున్న ప్రస్తుత తరుణంలో విదేశాలలో తెలుగు వెలగడం నిజంగా హర్షణీయం.

నిలువెత్తు అభిమానం

సుమలత-రవి దంపతులు, కాలిఫోర్నియా



నేను 2012లో అమెరికాకు వచ్చాను. కాలిఫోర్నియా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఉద్యోగం చేస్తున్నాను. నా భార్య సుమలత గృహిణి. మాకు ఇద్దరు పిల్లలు బాబు పరీక్షిత్ నర్సరీ చదువుతున్నాడు. పాప స్నికిత గౌరి ఇంట్లోనే అమ్మ దగ్గర పాఠాలు నేర్చుకుంటుంది. ఇంట్లో మా పిల్లలు తెలుగులో స్పష్టంగా మాట్లాడుతారు. చిన్నప్పటి నుంచి మన సంస్కృతి, సంప్రదాయలను వారికి తెలియజేస్తున్నాం. నా ప్రాథమిక విద్యాభ్యాసం తెలుగులోనే పూర్తి చేశాను. ఇక్కడ ఉండేవాళ్లమంతా కలిసి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుంటాం. మనవాళ్లు చాలా మంది ఉండటంతో వారందరితో మేము తెలుగులోనే మాట్లాడుతాం. భాష ఔన్నత్యాన్ని ఇక్కడి మా తోటి సహోద్యోగులకు వివరిస్తాను.

తెలుగులోనే మాట్లాడుకుంటాం

నాగుల శైలజ- శ్రీకాంత్ దంపతులు, అమెరికా

మా స్వగ్రామం మంచిర్యాల. నేను వృత్తిరీత్యా ఐదేళ్లుగా మిచిగన్ రాష్ట్రంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తున్నాను. నా భార్య మా పాపను చూసుకుంటూ ఇంట్లో ఉంటుంది. శాన్వి ప్రస్తుతం స్థానిక పాఠశాలకు వెళ్తోంది. అక్కడ ఆంగ్లబోధన అయినప్పటికీ ఇంటికి వచ్చిన తర్వాత మన ఓనమాలు నేర్పిస్తుంటాం. మా ఇంట్లో తెలుగులోనే మాట్లాడుకుంటాం. పాపకి మన శ్లోకాలపై శిక్షణను ఇస్తున్నాం. ఇప్పటికే రెండు, మూడు శ్లోకాలను అవలీలగా చదువుతోంది. తెలుగు పుస్తకాలను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసి చాలా ఇష్టంగా చదువుతాం. ఇంట్లో పుస్తకాలు చాలా ఉన్నాయి. ఇక పండగలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించుకుంటాం. మన సంప్రదాయాలను ఇక్కడి వారికి వివరిస్తుంటే ఆత్రుతతో వింటుంటారు. మన అక్షరాలను నేర్పించాలని అడుగుతుంటారు.



మాతృభాషతోనే మనో వికాసం

స్వాతి-అజయ్‌కుమార్ దంపతులు, డల్లాస్



మా స్వస్థలం లక్సెట్టిపేట. ఎంఎస్ చదివేందుకు పదేళ్ల కిందటే అమెరికాకు వచ్చాను. చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగరీత్యా ఇక్కడే పలు రాష్ట్రాలను తిరిగాను. వివాహం చేసుకుని డల్లాస్‌లో స్థిరపడ్డాను. నాతో పాటు నా భార్య స్వాతి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పనిచేస్తున్నాం. మాకు కవల పిల్లలు అన్య, ఆరవ్ ఒకటో తరగతి చదువుతున్నారు. ఎక్కువగా తెలుగులోనే మాట్లాడుతాం. ఇంటికొచ్చాక పిల్లలతోనే ఎక్కువ సమయాన్ని కేటాయించి చరవాణుల్లో పద్యాలు, శ్లోకాలను నేర్పిస్తుంటాం. కొందరు తెలుగులో మాట్లాడితే చులకనభావంగా చూస్తారు కానీ అది నా దృష్టిలో తప్పుగా భావిస్తాను. మాతృభాషలో మాట్లాడితే మనోవికాసం కలుగుతుంది. మన సంస్కృతి, సంప్రదాయాలంటే ఇక్కడి ప్రజలు సైతం చాలా గౌరవించడం ఆనందంగా ఉంటుంది.

క్రమం తప్పకుండా

శిరీషా-మల్లేష్ దంపతులు, సింగపూర్



నేను ఆరేళ్లుగా సింగపూర్‌లో ఉంటున్నాను. ఇక్కడ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాను. నా భార్య గృహిణి. మా బాబు విద్యాబోజ మూడో తరగతి చదువుతున్నాడు. పాప జితిషా నర్సరీ చదువుతోంది. ఇద్దరు పిల్లలు తెలుగును చక్కగా మాట్లాడుతారు. ఇక్కడ తెలుగువారు నిర్వహించే కార్యక్రమాలకు వెళ్తుంటాను. నిత్యం అంతర్జాలంతో తెలుగు పత్రికలను క్రమం తప్పకుండా చదవడం అలవాటుగా మారింది. మన పండగలైన దసరా, బతుకమ్మలను ఇక్కడ ఘనంగా నిర్వహించుకుంటాం. భాష పరిరక్షణకు నెలకోసారి దగ్గర్లో ఉన్న తెలుగువారితో కలిసి పలు రకాల కార్యక్రమాలు ఒకేచోట నిర్వహించి భాషను మననం చేసుకుంటాం.

నేటి ఆధునిక కాలంలో ఆంగ్లభాషకు ఉన్న ప్రాధాన్యం అంతాఇంతా కాదు. అలాంటిది ఆంగ్ల మాధ్యమంలో చదువుతున్నా... తెలుగు భాషలో వందలాది శతకాలను కంఠస్థం చేస్తున్నారు. వేమన, నరసింహ, సుమతి శ్రీకృష్ణ శతకాలు, భగవద్గీతను అవలీలగా చదువుతున్నారు. ఆంగ్లమధ్యమంలో చదివిన అమ్మ భాషా మరువమంటూ ఆకట్టుకుంటున్నారు ఈ విద్యార్థులు.

పద్యాలన్నా, శ్లోకాలన్నా ఎంతో ఇష్టం

ఆర్.లక్ష్మిప్రసన్న, పదో తరగతి, మంచిర్యాల



నాకు తెలుగు భాష మాట్లాడటం, పద్యాలు లయబద్ధంగా పాడటం చాలా ఇష్టం. నా ఆసక్తిని చూసి మా తల్లిదండ్రులు స్థానిక శిక్షకురాలు దగ్గర సంగీతం నేర్పించారు. ధర్మపురి శేషప్ప కవి రచించిన శ్రీనృసింహ స్వామి శతకంలోని పద్యాలు అవలీలగా చదువుతాను. సీస పద్యాలు కఠినంగా ఉన్నా వాటిపై ఉన్న మక్కువతో నేను చాలా సులువుగా నేర్చుకున్నాను. పాఠశాలలో కూడా పద్యాలు చదవడం, లయబద్ధంగా పాడటం వల్ల నాకు మంచి గుర్తింపు లభిస్తోంది. పలు పద్యాల తోరణం పోటీల్లో అనేక బహుమతులు గెలుచుకున్నాను.

తెలుగుపై మక్కువ

శ్రేయ, తొమ్మిదో తరగతి మంచిర్యాల



మా నాన్న ఆంగ్ల ఉపాధ్యాయుడైనా నాకు తెలుగుపై మక్కువ కలిగేలా పద్యాలు వల్లెవేయించేవారు. పాటలు వినడం, పద్యాలు పాడటం చిన్ననాటి నుంచే నా అభిరుచిగా మారిపోయాయి. శ్రీకృష్ణ శతకంలోని పద్యాలు కంఠస్థం చేశాను. నాకు చిత్రాలు వేయడం కూడా చాలా ఇష్టం ఏ చిత్రం వేసినా దానికి తగినట్టుగా కథలు తయారుచేస్తాను. తెలుగుకు సంబంధించిన పలు పోటీల్లో అనేక బహుమతులు సాధించాను. రాబోయే కాలంలో తెలంగాణపై కథలను రచించి ప్రపంచానికి తెలుగుభాష గొప్పతనాన్ని చాటిచెబుతాను.

భాషను బతికించేందుకు వయస్సు బేధం అడ్డుకాదు అంటున్నారు మంచిర్యాలకు చెందిన ఇద్దరు కవులు. ఒకరూ విశ్రాంత ఉద్యోగి కాగా మరొకరూ నవయువకుడు. వయస్సులో తేడా కనిపించినా తెలుగుభాషపై మమకారం చాటడంలో ఎవరికి వారే సాటి.

అవిశ్రాంతుడు...



తెలుగుకు ప్రాచీన హోదా కల్పించాలని అప్పట్లోనే ఉద్యమానికి ఊపిరి ఊదారు మంచిర్యాలకు చెందిన భాషాభిమాని, విశ్రాంత అధ్యాపకుడు తుమ్మల మల్లారెడ్డి. మంచిర్యాల జిల్లా కేంద్రం రెడ్డికాలనీకి చెందిన ఈయన ఉద్యోగ జీవితం ఆరంభం నుంచి ఎంతోమంది విద్యార్థులకు భాషపై మక్కువ పెంచేలా కృషి చేశారు. ఉద్యోగ విరమణ పొందిన భాషాభిమాన్ని వదులుకోలేక తెలుగుభాష కోసం కృషిచేస్తున్న యువతరాన్ని వెన్నుతట్టి సన్మానాలతో సత్కరిస్తున్నారు. వాడుక భాషలో ఏ ఒక్క ఆంగ్ల పదాన్ని మాటవరసకైనా ఉచ్చరించని మల్లారెడ్డి భాషతో పాటు నైతికవిలువల గురించి నలుగురు కనపడితే చాలు వారికి వివరించే యత్నం చేస్తున్నారు. ఎక్కడ కవిసమ్మేళనం జరిగినా, మరే భాషా కార్యక్రమం జరిగినా అక్కడికి నడిచివెళ్లడం.. అందులో భాగస్వామ్యం కావడం నిత్యకృత్యంగా మార్చుకున్నారు.

నిరంతరం భాషా సేవ

ఏడేళ్ల నుంచి ఓ ప్రైవేటు పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తూ విద్యార్థులకు భాషపై అభిరుచిని పెంచుతున్నారు పెద్ది భరత్. ఏటా తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, సాహితీ పద్యాలలో ఎంతో ప్రోత్సాహం అందించి వివిధ కార్యక్రమాలు జరిపిస్తున్నారు. తెలంగాణ సంస్కృతి అయిన బతుకమ్మ, కవితలు, జానపద నృత్యాలు ఆసక్తి ఉన్న విద్యార్థులకు నేర్పిస్తున్నాను. అంత్యాక్షరీ, అష్టావధానం, జానపద బుర్రకథలు కూడా పరిచయం చేస్తున్నారు. తెలుగు చరిత్ర, శాసనాలు, వ్యాకరణ గ్రంథాలు చదవటం వల్ల భాషపై పట్టు సాధించారు. విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు పెడుతూ అమ్మ భాషపై మక్కువ పెంచుతున్నారు. ఆంగ్లమాధ్యమ విద్యార్థులకు పద్య, కావ్య, నాటక, నృత్య రంగాలలో తర్ఫీదు ఇస్తున్నారు. చందస్సులో పద్యాలు రాస్తూ అంతర్జాలంలో పెడుతున్నారు. వివిధ హాస్యనాటకాలు, యాత్ర, చారిత్రక వ్యాసాలు, భారతమాత శతకం, వంద వరకు వచన కవితలు వందలాదిగా రాశారు..






మక్కువ పెంచుకుంటున్న యువత..

యువత అంతర్జాలంతోనే ఎక్కువ సమయాన్ని గడుపుతోంది. గతంలో చరవాణుల్లో ఆంగ్లపదాలనే వాడుతుండేవారు. ఇప్పుడు తెలుగుకు సంబంధించిన ప్రత్యేక యాప్‌లు అందుబాటులోకి రావడంతో వాటిపై ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపిస్తున్నారు. ఆంగ్లమాధ్యమంలో చదివిన విద్యార్థులు కూడా చరవాణుల్లో తెలుగులోనే సందేశాలు పంపుతున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్‌లతో ఏ సామాజిక మాధ్యమంలోనైనా తెలుగుకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో ఆంగ్లం రానివారికి కూడా సందేశాలు అర్థమవుతున్నాయి. అంతర్జాలంలో నీతి కథలు, భగవద్గీత, పురాణాల సమాచారం ఇలా ఏ రంగానికి చెందిన విషయాలైనా పూర్తిగా తెలుగులో అందుబాటులో ఉండటంతో ప్రతి ఒక్కరి సులువుగా మారింది.

అంతర్జాలంలో నేర్చుకోండి ఇలా..



తెలుగుభాషను నేర్చుకోవాలని ఆసక్తి ఉన్నవారు చాలా సులభంగా నేర్చుకోవచ్చు. తమ చరవాణి, సంగణకం ద్వారా గుగూల్ ప్లే స్టోర్‌కి వెళ్లి 'లర్న్ తెలుగు క్విక్లీ' అని టైప్ చేసి డౌన్‌లోడు చేసుకోవచ్చు. దీని ద్వారా తెలుగును చాలా సులువుగా తక్కువ రోజుల్లో నేర్చుకోవచ్చు. 2013లో ప్రారంభమైన ఈ యాప్‌ను ఇప్పటికే లక్ష మందికి పైగా డౌన్‌లోడ్ చేసుకున్నారు.

అన్నీ తానై.. జీవితాంతం తోడై!



● భార్య లేనిదే బతుకు లేదు
● నేడు భార్యల దినోత్సవం

నీకెంత అదృష్టం కలిసి వచ్చినా.. నీవెంత కష్టపడేవాడివైనా.. నువ్వెంత తెలివైనవాడివైనా.. ఇంట్లో నీ భార్య సహకారం లేనిదే ప్రపంచంలో రాణించలేవు.. ఆడవారికి పెళ్లికి ముందు అమ్మా, నాన్నా, అక్కా, చెల్లి, తమ్ముడు.. ఇదే తన కుటుంబం...పెళ్లయిన తర్వాత అత్తా, మామ, భర్త, పిల్లలు.. ఇదే తన లోకంగా భావిస్తుంది. తన ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఎదగడానికి తానే కేంద్ర బిందువు అవుతుంది. మంగళవారం భార్యల దినోత్సవం సందర్భంగా 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

శ్రీరాంపూర్, న్యూస్‌టుడే

కుటుంబంలో భార్య, భర్తలు జోడు గుర్రాల్లాంటివారు.. ఇద్దరు సాఫీగా సాగితేనే కుటుంబ ప్రయాణం అంతే సులభంగా ముందుకెళ్తుంది. ఆలుమగల పవిత్ర బంధంలో ఒదిగిపోయి కుటుంబం ఎదగడానికి భార్య పోషించే పాత్ర అనన్య సామాన్యమైనది. ఎక్కడో పుట్టి పెరిగి, ఎక్కడో చదివి తన వాళ్లందరినీ వదులుకుని, మెట్టింట అడుగు పెట్టిన మహిళ తన పుట్టింటి గౌరవాన్ని రెట్టింపు చేయడానికి తన అభిరుచుల్ని వదులుకుని, భర్త కుటుంబంలోని ఆచార వ్యవహారాలు, అభిరుచులను గమనించి వాటికి అనుగుణంగా నడుచుకుంటుంది. కొంత కాలానికి తనదైన శైలిలో కుటుంబ రథాన్ని నడిపించి, తానే కుటుంబానికి మార్గదర్శిగా మారుతుంది. భర్త ఆదాయాన్ని, ఖర్చులను గమనిస్తూ తన అవసరాల్ని, ఖర్చును తగ్గించుకుని, పొదుపుగా సంసార సాగరాన్ని ఈదుతుంది. గ్రామాల్లో ఇంటి పనులన్నీ చక్కబెట్టి, తనవారి కోసం సద్దిమూట కట్టుకుని పొలం, కూలీ పనులకు వెళ్లే గృహిణులను మనం చూస్తూ ఉంటాం. పట్టణాల్లో చదువుకున్నవారైతే ఉద్యోగాలు చేసి తమ కుటుంబాలు ఆర్థికంగా పైకి ఎదగడానికి సహకరిస్తుంటారు. ఇలా అలుపెరుగకుండా, స్వార్థం లేకుండా జీవితాంతం పనిచేసే భార్య గురించి ఎంత చెప్పినా తక్కువే.

ఆమెవల్లనే అధికారినయ్యా..

- దొంత వెంకటేశ్వర్లు, వెంటిలేషన్ అధికారి



డిగ్రీ పూర్తయిన తర్వాత నాకు వివాహమైంది. ఆమె అప్పటికి బీ-ఫార్మసీ చదువుతోంది. సింగరేణిలో బదిలీ ఫిల్లర్‌గా అప్పుడే ఉద్యోగంలో చేరాను. తాను బీ-ఫార్మసీ పాసైన తర్వాత గేట్ పరీక్ష రాసి, మొదటి ప్రయత్నంలోనే ఎం-ఫార్మసీలో సీటు తెచ్చుకుంది. నేను అప్పటికే సింగరేణిలో మైనింగ్ సర్దార్ పరీక్షకు సన్నద్ధం అవుతున్నాను. అప్పట్లో నాకు ఆంగ్లంపై పట్టులేదు. పరీక్షల కోసం కుస్తీ పడుతుంటే చూసి ఆంగ్లంలో ఉన్న మైన్స్ రెగ్యులేషన్స్ పుస్తకాన్ని తాను చదివి తెలుగులో అర్థం అయ్యేలా చెప్పడంతో సర్దార్ పరీక్ష పాస్ అయ్యా. తాను ఒకవైపు చదువుతూనే నన్ను కూడా చదవమని ప్రోత్సహించడంతో నేను ఓవర్‌మెన్ పరీక్ష పాసై, సంస్థలో ఓవర్‌మెన్‌గా పదోన్నతి పొందాను. ఆమె ప్రోత్సాహంతోనే ద్వితీయశ్రేణి మైన్ మేనేజర్స్ సర్టిఫికెట్ కోసం పరీక్ష రాసి పాసై, అండర్‌మేనేజర్‌గా పదోన్నతి పొందాను.

ప్రశంసలు, అవార్డులన్నీ ఆమె వల్లే..

-డి. ప్రభాకర్, ఏడీఎఫ్ఓ



పీజీ పూర్తి చేసిన తర్వాత ఫైర్ అధికారిగా ఉద్యోగం వచ్చిన కొత్తలో శశికళతో నా వివాహమైంది. వేసవిలో సెలవులు లభించేవి కాదు, బంధువుల ఇళ్లలో జరిగే శుభకార్యాలను వదులుకోవాల్సి వచ్చినా, నేనున్నానంటూ వెన్ను తట్టి, నా తరపున ఆమె హాజరై వారికి నచ్చజెప్పేది. విపత్తుల్లో ఆస్తుల్ని, ప్రజల్ని కాపాడినప్పుడు ప్రశంసిస్తూ, ఇంకా మంచి పనులు చేయాలని చెప్పడంతో విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేస్తూ రెండు సార్లు ముఖ్యమంత్రితో ప్రశంసాపత్రాలు తీసుకోగా, ఐదు నగదు ప్రోత్సాక బహుమతులు సాధించాను. పది సార్లు జిల్లా పాలనాధికారులతో ప్రశంసా పత్రాలు తీసుకున్నా. పెళ్లైన తర్వాత ఆమె ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా చేరింది. మా చిన్న పాపను ఆమె పనిచేసే లక్సెట్టిపేట ప్రభుత్వ పాఠశాలలోనే చదివించడానికి నన్ను ఒప్పించి చదివిస్తుంది.

బహుముఖ పాత్రల్లో జీవిస్తుంది

- జి.మల్లేష్, సింగరేణి ఉద్యోగి



నేను జీఎం కార్యాలయంలో క్లర్కుగా పని చేస్తూ, వివిధ సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని పేరు తెచ్చుకోవడానికి నా భార్య శిరీష ప్రోత్సాహమే అధికం. ఆమె తల్లిగా, నాన్నగా, సోదరిగా, స్నేహితురాలిగా బహుముఖ పాత్రలు పోషించడమే కాదు వాటిలో జీవిస్తుంది. నాకంటే ఎక్కువగా మా తల్లిని బాగా చూసుకుంటుంది. నేను, నా పిల్లలు స్వచ్ఛంద కార్యకర్తలుగా ఎదగడానికి తగిన సలహాలు సూచనలిస్తూ ముందుకు నడిపిస్తుంది. యోగాభ్యాసం జీవితంలో ఒక భాగం అయ్యేలా చేసింది. ఇప్పుడు నేను వందల మందికి ఉచిత యోగాభ్యాసం నేర్పించేలా చేసింది. నా ఆర్థిక పరిస్థితిని చూసి, ఇంటిని సాఫీగా నడపడానికి బ్యూటీ పార్లర్ నెలకొల్పి చేదోడువాదోడుగా నిలుస్తూనే, పేదలకు ఉచిత శిక్షణ ఇస్తూ, కుటుంబాన్ని అన్నీ తానై నడపడం నా అదృష్టం.

నన్ను ఎదగనిస్తూ.. తాను ముందుకెళ్తూ

- గుడిమల్ల శ్రీనివాస్, హెడ్ ఓవర్‌మెన్



నాకు ఉద్యోగం దొరకకముందే పెద్దలు పెళ్లి చేశారు. పెళ్లైన తర్వాత సింగరేణిలో బదిలీ ఫిల్లర్‌గా ఉద్యోగం వచ్చింది. నా భార్య హైమావతి ప్రోత్సాహంతో ఏడాదిలోనే మైనింగ్ సర్దార్ పరీక్ష పాసయ్యాను. పదోన్నతి లభించింది. నాకు ఉద్యోగం వచ్చే నాటికి ఆమె ఇంటర్ చదివారు. తర్వాత డిగ్రీ చేసి, బీఈడీ చేసి, డీఎస్సీ రాసి ఉపాధ్యాయురాలి (ఎస్‌జీటీ) గా ఎంపికయ్యారు. ఇద్దరం కిందిస్థాయి నుంచి ఒక్కో మెట్టు ఎక్కుతూ వస్తున్నాం. కుటుంబం బరువు బాధ్యతలన్నీ ఆమె చూస్తూ, నేను ఉద్యోగంలో ఉన్నత స్థాయులకు చేరుకోవడానికి ఎంతో తోడ్పాటునందించడం వల్లనే మేం ఇప్పుడీ స్థితికి చేరుకోగలిగాం.



నాకు సేవలు చేస్తూ, బతుకు బండి లాగుతూ..

- ఈరవేని రాజు, దండేపల్లి

దండేపల్లి: నేను దండేపల్లి మండలంలోని ఒక ప్రభుత్వ పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తున్నా. నాభార్య పేరు గీతారాణి. కీళ్లవాతంతో నడవడం కష్టంగా మారితే తాను నాకు అన్ని సపర్యలు చేసి, అన్నం తినిపించడమే కాకుండా, వైద్యులు చెప్పినట్లుగా ఫిజియోథెరపీ చేయడంతో కొద్దికొద్దిగా నడిచి సాధారణ స్థితికి చేరకుంటున్నా. కుటుంబం ఆర్థికంగా చితికి పోకుండా ఉండేందుకు ఆమె ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ, కుటుంబం బరువు బాధ్యతలను పంచుకొంటున్నారు. మా కొడుకు, కూతురితోపాటు నన్ను కూడా ఒక కొడుకులా చూసుకొంటుంది.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT


మాట్లాడుతున్న డీఎస్పీ మనోహర్‌రెడ్డి

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

డీఎస్పీ మనోహర్‌రెడ్డి

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని డీఎస్పీ మనోహర్‌రెడ్డి అన్నారు. స్థానిక బుధవార్‌పేట్ మున్నూరుకాపు సంఘభవనంలో సోమవారం పోలీస్ కానిస్టేబుళ్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసు ఉద్యోగాల ప్రాధాన్యతను వివరించారు. నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు పాత్ర కీలకమని పేర్కొన్నారు. విధినిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని, అప్పుడే ఉద్యోగ సంపాదన, విధినిర్వహణ సులభమవుతుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం విస్తృతమైన ఈ రోజుల్లో ఆధునిక విజ్ఞానంపై అవగాహన పెంచుకొని మన ఉన్నతికి ఉపయోగించుకోవాలన్నారు. ఇందులో పట్టణ, గ్రామీణ సీఐలు జాన్ దివాకర్, జీవన్‌రెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

నిమజ్జన ప్రదేశం పరిశీలన

వినాయక నవరాత్రి ఉత్సవాల అనంతరం విగ్రహాలను నిమజ్జనం చేసే స్థానిక బంగల్‌పేట్ శివారులోని వినాయక సాగర్ (బంగల్‌చెరువు)ను పోలీసు అధికారులు పరిశీలించారు. ఏ ప్రాంతంలో నిమజ్జనం జరుగుతుంది, ఎన్ని విగ్రహాలు వస్తాయి, ఎక్కడెక్కడ బందోబస్తు చర్యలు చేపట్టాలి, ఎంత సిబ్బంది అవసరమవుతారు తదితర అంశాలపై అధికారులు చర్చించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కల్గకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటుచేయాలని డీఎస్పీ సూచించారు.

ఆటలకు ఏదీ బాసట...!

- ప్రోత్సాహం లేక నిరుత్సాహం
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం

నిర్మల్, న్యూస్‌టుడే

నిర్మల్‌లో జాతీయ, రాష్ట్రస్థాయిలో జరిగే వివిధ పోటీలకు ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు ఉన్నారు. ఆయా పోటీల్లో ప్రతిభను చూపెట్టి జిల్లాకు మంచిపేరు తీసుకొచ్చారు. నిర్మల్‌కు క్రీడలకు నియలంగా మార్చుతామని.. ఆటలకు అండగా ఉంటామని ప్రసంగాల్లో పాలకులు ఉదరగొడుతున్నా.. ఆచరణలో ఆ దిశగా అడుగులు వేయడం లేదు. ప్రతిభ గల క్రీడాకారులున్నా వారికి ప్రోత్సహించే వారు లేకపోవడంతో ఆటలపై ఆసక్తి తగ్గిపోతోంది. క్రీడాకారులను ఆటలవైపు ఆసక్తి చూపిస్తున్నా ప్రోత్సహించే వారు కరవయ్యారు. మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా 'న్యూస్‌టుడే' కథనం.

జిల్లా కేంద్రంలో ఒకే ఒక ఎన్టీఆర్ మినీ స్టేడియం మైదానం ఉంది. ఈ స్టేడియం అభివృద్ధి కోసం రూ. 1.20 కోట్లు విడుదలయ్యాయి. ఈ నిధులతో పనులు ఏడాది నుంచి కొనసా..గుతూనే ఉన్నాయి. మైదానాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రకటిస్తున్నా.. అందుకు తగ్గట్టుగా చర్యలు తీసుకోవడం లేదు. ఈ స్టేడియం పక్కనే ప్రియదర్శినినగర్ కాలనీ ఉంది. జాతీయ రహదారి పక్కనే ఉండటం వల్ల ఆ కాలనీవాసులు ఇదే మార్గం మీదుగా రాకపోకలు కొనసాగిస్తున్నారు. ఏకంగా మైదానం మధ్య నుంచి రాకపోకలు ఉండటం వల్ల ప్రధాన రహదారిగా మారింది. ఆటలు, బస్సులు, లారీలు కూడా మైదానం మధ్య నుంచి వెళ్తున్నారు. ద్విచక్ర వాహనాలకైతే చెప్పాల్సిన అవసరం లేదు. ఓ వైపు ఆటలు ఆడుతుండగానే మరోవైపు స్పీడుగా వాహనాలు వెళ్తున్నాయి. బంతి కోసం పరుగు తీసే క్రమంలో క్రీడాకారులకు వాహనాలు ఢీ కొట్టిన సంఘటనలు కోకొల్లలు. ప్రమాదాలకు గురైన క్రీడాకారులు ఆటలకు స్వస్తి పలకాల్సిన పరిస్థితులు ఉన్నాయి. సమస్య తీవ్రంగా ఉన్నా.. రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ఈ రహదారిని మూసి వేయడం లేదంటూ క్రీడాకారులు ఆరోపిస్తున్నారు. మైదానం మధ్య నుంచి రహదారిని మూసివేయించాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇతర మండల కేంద్రాల్లోనూ మైదానాలు లేని కారణంగా ఆటలు ఆడేందుకు ఆసక్తి చూపించడం లేదు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోనూ క్రీడా మైదానాలు లేక క్రీడారంగం మరుగున పడుతోంది.

శిక్షకులు లేకుండానే ఆటలు..

నిర్మల్ జిల్లా కేంద్రంగా ఏర్పడిన ఆర్నెళ్లుగా గడిచినా క్రీడాభివృద్ధి కోసం సరైన చర్యలు తీసుకోవడం లేదు. ఆటలపై ఉత్సాహం ఉన్నా మెళుకువలు నేర్పించే శిక్షకుడిని నియమించలేదు. దీంతో సీనియర్ క్రీడాకారుల వద్ద జూనియర్ క్రీడాకారులు నేర్చుకుంటున్నారు. ఎన్టీఆర్ మినీ స్టేడియం భవనాన్ని క్రీడాభివృద్ధి సంస్థ తమ ఆధీనంలోని తీసుకున్నా ఆటలకు సరైన సదుపాయాలు కల్పించడం లేదు. ఈ మినీ స్టేడియం భవనంతో పాటు మైదానాన్ని వివిధ ప్రైవేటు వ్యాపారులు, సంస్థలకు, పార్టీల బహిరంగ సభలకు అద్దెకు ఇస్తున్నారు. అద్దెరూపంలో డబ్బులు వసూలు చేస్తున్నా.. క్రీడాకారులకు మాత్రం క్రీడా సామాగ్రికి ఇవ్వడం లేదు. కనీసం ఆటలు ఆడి అలసిపోతే కనీసం మంచినీటి వసతి కూడా కల్పించడం లేదు. క్రీడాభివృద్ధిపై చిన్నచూపు చూడటంపై క్రీడాకారులు ఆ'వేదన'ను వ్యక్తం చేస్తున్నారు.


నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియం

క్రీడాభివృద్ధికి నిధులు కేటాయించాలి

- మజహర్, సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు

నిర్మల్ క్రీడలకు నిలయంగా ఉంది. జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు ఉన్నారు. ఇక్కడ క్రీడా మైదానం అభివృద్ధి చేయడంతో పాటు అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి. క్రీడలు ఆడేందుకు పిల్లలు ఆసక్తి చూపిస్తున్నా.. ఆటలు ఆడించేందుకు శిక్షకులను నియమించడం లేదు. క్రీడా సామాగ్రి కూడా ఇవ్వడం లేదు. వేసవి సెలవుల్లో వివిధ క్రీడల్లో శిక్షణలు ఇచ్చేందుకు అవసరమైన నిధులు విడుదల చేయాలి.


గుంతలుగా ఉన్న మైదానం

కడెం జలాశయానికి కొనసాగుతున్న వరదనీరు


కడెం: జలాశయం ఎగువప్రాంతంలో కురుస్తున్న వర్షాలతో కడెంకు వరదనీరు వస్తోంది. జలాశయంలో నీటి మట్టం పూర్తిస్థాయికి చేరువలోనే ఉండడంతో ఎక్కువ మొత్తంలో వస్తున్న వరదనీటిని అధికారులు గోదావరికి విడుదల చేస్తున్నారు. పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 700 అడుగులు కాగా నీటిమట్టంను 698.5 అడుగుల వద్ద నిలకడగా ఉంచుతున్నారు. ఎగువన కురుస్తున్న వర్షాలతో వరదనీరు 5 వేల క్యూసెక్కులకు పైగా వస్తుండడంతో జలాశయం ఒక వరదగేటును ఎత్తి అదేస్థాయిలో నీటిని గోదావరికి వదులుతున్నారు. సోమవారం వరదనీటి రాకడ కొనసాగడంతో గేటును అలాగే ఎత్తి ఉంచారు. కుడి, ఎడమ కాల్వలకు నీటి విడుదల కొనసాగుతోంది.


కడెం జలాశయం వరదగేటు ఎత్తిన దృశ్యం

సీపీఎస్ విధానం దుర్మార్గమైన చర్య

టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిరెడ్డి

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలుచేస్తున్న సీపీఎస్ విధానం దుర్మార్గమైన చర్య అని టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిరెడ్డి విమర్శించారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నూతన పింఛన్ విధానం వల్ల ఉద్యోగులకు సామాజిక భద్రత లేకుండా పోతోందన్నారు. పాత పింఛన్ విధానమే అమలుచేయాలని డిమాండ్‌చేస్తూ సెప్టెంబరు 1న అన్ని జిల్లా కేంద్రాల్లో టీయూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సామూహిక ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులంతా నల్లబ్యాడ్జీలు ధరించి ఆందోళనలో పాల్గొనాలన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోకుండా ఉన్న ఏకీకృత సేవానిబంధనల అమలు విషయంలో రాష్ట్రప్రభుత్వం తీసుకున్న చొరవే కీలకమని, అదేరీతిలో సీపీఎస్ విధానం రద్దుకోసమూ ప్రయత్నించాలని కోరారు. సేవా నిబంధనలను త్వరితగతిన పూర్తిచేసి పదోన్నతులు కల్పించాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని సూచించారు. సమావేశంలో రాష్ట్ర సహాధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, సంయుక్త కార్యదర్శి లచ్చిరాం, కార్యదర్శులు లక్ష్మిప్రసాద్‌రెడ్డి, దేవన్న, జిల్లా అధ్యక్షుడు మురళీమనోహర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగభూషణ్, భోజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న స్వామిరెడ్డి

భైంసా గ్రామీణం: ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన సీపీఎస్ విధానం వల్ల ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు బల్సుగజ్జారాం అన్నారు. సీపీఎస్ విధానం రద్దు కోరుతూ మండల విద్యావనరుల కేంద్రంలో సోమవారం మండల విద్యాధికారి సదానందంకు వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏకీకృత విధానాన్ని అమలు పరచడంతోపాటు ఉపాధ్యాయ పదోన్నతులు చేపట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏ. గోపాల్, అసోసియేట్ అధ్యక్షులు పుండలిక్, వసంత్‌రావు, ఉపాధ్యక్షులు దస్తగిరి, నీలా, కార్యదర్శి ఎన్. కృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న పీఆర్టీయూ నాయకులు

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

రైతు సంఘాల ఏర్పాటుకు ప్రత్యేక ప్రణాళికలు * మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి


నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమ ప్రధాన ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకు సాగుతున్నారని, వారు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ పరిష్కరించే దిశగా ప్రత్యేక ప్రణాళికలను రూపొందించారని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పేర్కొన్నారు. నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశాన్ని సోమవారం కార్యాలయంలో నిర్వహించారు. అనంతరం మార్కెట్ యార్డు ఆవరణలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో మార్కెట్ కమిటీలకు ఎంతో ప్రాముఖ్యత పెరిగిందన్నారు. రైతుల అభ్యున్నతే ధ్యేయంగా సౌకర్యాల కల్పన, గిట్టుబాటు ధరలు కల్పించడం, ఎరువులు, విత్తనాలు సకాలంలో అందజేయడం వంటి అనేక కార్యక్రమాలను విజయవంతంగా చేపడుతోందన్నారు. ప్రతీ మండలంలోనూ గోదాముల నిర్మాణం చేపట్టిందన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంగా ఏర్పడిన ప్రస్తుత తరుణంలో ఇక్కడి మార్కెట్ యార్డును మరింత అభివృద్ధి చేసేందుకు మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరవ చూపి నిధులను కేటాయించేందుకు సుముఖత వ్యక్తం చేశారని అన్నారు. రాబోయే రోజుల్లో రైతు బంధు కార్యక్రమాన్ని అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.


సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న మంత్రి, ఛైర్మన్లు, డైరెక్టర్లు

పకడ్బందీగా రైతు సంఘాల ఏర్పాటు...

ప్రభుత్వం ఎకరానికి రూ. నాలుగువేలను అందించి రైతులను ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో వచ్చే ఏడాది నుంచి చేపట్టబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రైతు సంఘాల ఏర్పాటుకు ప్రత్యేక ప్రణాళికలను రూపొందించిందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా గ్రామస్థాయిలోని రైతులందరినీ కలుపి 15 మందితో గ్రామస్థాయిలో అన్ని వర్గాలు, మహిళల భాగస్వామ్యంతో రైతు సంఘాన్ని ఏర్పాటు చేయనున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని వచ్చే నెల ఒకటో తేదీ నుంచి నాలుగు వరకు పూర్తి చేస్తారన్నారు. అనంతరం 24 మంది సభ్యులతో మండల కమిటీని ఆరో తేదీ వరకు, 24 మందితో జిల్లాస్థాయిలో తొమ్మిదో తేదీ వరకు కమిటీలను ఏర్పాటు చేస్తారన్నారు. ఈ కమిటీల్లో ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పూర్తిస్థాయిలో పారదర్శకంగా, పకడ్బందీగా చేపట్టేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు. వచ్చే నెల 10 నుంచి 13 వరకు ఎన్నికైన సభ్యులకు శిక్షణ ఉంటుందన్నారు. 14న రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేయనున్నారని పేర్కొన్నారు. ఈ కమిటీల ఏర్పాటుతో రైతులకు పెద్ద ఎత్తున ప్రయోజనం చేకూరనుందని, వారికి అవసరమైన ఎరువులు, విత్తనాలు అందడంతో పాటు, గిట్టుబాటు ధరలు కలుగనున్నాయని తెలిపారు. ఇప్పటికే వ్యవసాయ శాఖ తరుపున రైతుల భూముల సర్వేలు చేపట్టారని, రెవెన్యూ పరంగా ఆ శాఖ ప్రస్తుతం సర్వేలు నిర్వహిస్తోందన్నారు. రైతులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వారికి పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలన్న ప్రధాన ధ్యేయంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రాబోయే రోజుల్లో బ్యాంకుల వారే రైతుల వద్దకు వచ్చి రుణాలు తీసుకోవాలని చెప్పే రోజులు రానున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నిర్మల్, సారంగాపూర్ మార్కెట్ కమిటీల ఛైర్మన్లు దేవేందర్‌రెడ్డి, రాజ్‌మహ్మద్, మున్సిపల్ ఛైర్మన్ అప్పాల గణేశ్ చక్రవర్తి, మార్కెట్ కమిటీ ఏడీ శ్రీనివాస్, ఏడీఏ వినయ్‌బాబు, ఏఎంసీ వైస్ ఛైర్మన్ కొప్పుల శ్రీధర్, తెరాస రాష్ట్ర కార్యదర్శి వి. సత్యనారాయణగౌడ్, నాయకులు మొయినొద్దీన్, రమేశ్, ముత్యంరెడ్డి, శ్రీనివాస్, నవీన్‌రావు, గణేశ్, ఏఎంసీ డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథ పఠనం.. కఠినం



- ప్రాభవం కోల్పోయిన పఠనాలయాలు
- సిలబస్‌కు అనుగుణంగా లేని పుస్తకాలు
- పాలనా పగ్గాలు చేపట్టని ఛైర్మన్లు
- కనిపించని మౌలిక వసతులు

సోన్, న్యూస్‌టుడే

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు. విద్యార్థులకు కావలసిన విజ్ఞాన సమాచారం అందించేవి గ్రంథాలయాలు. వివేకం, విద్యకు చిరునామ గ్రంథాలయాలు. ఇవి సమాజ విజ్ఞానాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయి. యువత, మహిళలు, అన్నివర్గాల ప్రజలకు సమాచారం తెలుసుకోవడంలో ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. సాంతంత్ర్య ఉద్యమకాలం నుంచి గ్రంథాలయాల ప్రాముఖ్యం పెరిగినా పాలకుల నిర్లక్ష్యంతో రానురాను ప్రాముఖ్యాన్ని కోల్పోతున్నాయి. పోటీ పరీక్షలకు అనువైన పుస్తకాలు అందుబాటులో లేకపోవడం పాఠకుల సహనానికి పరీక్షగా మారింది. తెలంగాణ వచ్చిన తర్వాత ప్రభుత్వం సిలబస్‌లో అనేక మార్పులు తీసుకొచ్చింది. మారిన సిలబస్‌కు అనుగుణంగా పుస్తకాలను మాత్రం అందించలేకపోయారు. జిల్లాల విభజన నేపథ్యంలో శాఖ గ్రంథాలయాలను జిల్లా గ్రంథాలయాలుగా మార్చారు. కానీ వసతులు, సిబ్బంది కొరత గురించి మాత్రం పట్టించుకోవడం లేదు. జిల్లా కార్యదర్శి, గ్రంథాలయ అధికారులు డిప్యూటేషన్‌పై జిల్లా గ్రంథాలయాల్లో పని చేస్తున్నారు.

నిర్మల్ జిల్లా కేంద్రం కావడంతో జిల్లా కార్యాలయాలు కూడా ఏర్పాటయ్యాయి. భాగ్యనగర్‌లో నూతన గ్రంథాలయ భవనాన్ని ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 5వేల మంది పాఠకులు రోజు గ్రంథాలయాలకు చదువుకోవడానికి వస్తారు. గత పాలకులు ఉన్నప్పుడు కొనుగోలు చేసిన పుస్తకాలు తప్ప మారిన సిలబస్‌కు అనుగుణంగా కొత్త పుస్తకాలు కొన్న దాఖాలాలు లేవు. పాఠకులకు కావలసిన పుస్తకాలను ఆన్ డిమాండ్ రిజిష్టర్‌లో నమోదు చేస్తే తెప్పించే వారు. ప్రస్తుతం అది అమలు కావడం లేదు. దీంతో నిరుద్యోగులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే వారు కచ్చితంగా నూతన సిలబస్‌నే చదవాల్సి ఉంటుంది. కాని ఇక్కడ అవి లేకపోవడంతో పాత పుస్తకాలతోనే కుస్తీ పట్టాల్సి వస్తోంది.

వసతుల లేమి..

జిల్లా కేంద్ర గ్రంథాలయంతో పాటు శాఖ గ్రంథాలయల్లో సైతం ఫర్నిచర్, కంప్యూటర్లు, గదులు, మూత్రశాలలు, తాగునీరు, పుస్తకాలు, ఆహ్లాదకరపు వాతవరణం ఇతర సౌకర్యాలు లేవు. తెలంగాణకు సంబంధించి ఇప్పటి జాయింట్ కలెక్టర్ అందించిన పుస్తకాలు తప్ప వేరే పుస్తకాలు లేవు. భవనం నిర్మించిన గుత్తేదారు పూర్తి బిల్లు రాలేదని మూత్రశాలలను నిర్మించకుండానే వదిలేశారు. దీంతో ఇక్కడ చదువుకోవడానికి వచ్చె నిరుద్యోగులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

డిజిటలైజేషన్ చేస్తేనే ఆదరణ

ఆధునిక దేవాలయాలుగా పేరొందుతున్న గ్రంథాలయాలు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుకోలేక పోతున్నాయి. ఎప్పటిలాగే పుస్తకాలకు పరిమితమైతే పఠనాసక్తి ఉన్నవారిని, నేటి యువతను ఆకర్షించడంలో గ్రంథాలయాలు వెనకబడి పోతాయి. సాంకేతిక హంగులను కలబోసే గ్రంథాలయాల కోసం ఎదురు చూడాల్సిన



జిల్లా గ్రంథాలయం

పరిస్థితి ఉంది. గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేస్తే గ్రామాల్లోని నిరుద్యోగ యువతకు ఎంతో మేలు కలుగుతుంది. అవసరం లేని చోట, శాఖల్లో ఆధునీకరణ చేసే కంటే అవసరమైన విజ్ఞానాన్ని పంచడం కోసం ప్రయత్నం చేస్తే ఫలితం ఉంటుంది. ఉమ్మడి జిల్లాలోని 52 గ్రంథాలయాలు ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. ప్రతి గ్రంథాలయంలో సంగణకం అందుబాటులో ఉంచితే పాఠకుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. తొలుత రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ముఖ్య

ఉమ్మడి జిల్లాలో మొత్తం గ్రంథాలయాలు	52
అన్ని రకాల పుస్తకాలు	4,81,882
రోజుకు వచ్చే పాఠకులు	5000
సభ్యత్వం తీసుకున్న వారు	35128
సొంత భవనాలు	17
అద్దె భవనాలు	2
పన్ను బకాయిలు..	రూ.9 కోట్లకు పైనే



గ్రంథాలయం లోపల చదువుతున్న పాఠకులు

కేంద్రాన్ని జిల్లా కేంద్రాలను అనుసంధానం చేయాల్సి ఉంటుంది. తద్వార కొత్త, కొత్త అప్‌డేట్స్ కరెంట్ అఫైర్స్, సాంకేతిక విద్యార్థులకు పరిశోధనలకు అవసరమైన జర్నల్స్ అందుబాటులోకి వస్తాయి. రాష్ట్ర గ్రంథాలయం సంస్థ నుంచి ఎప్పటికిప్పుడు అంతర్జాలం ద్వారా నూతన ఆవిష్కరణలను పొందుపరుస్తూ అన్నీ వర్గాల వారికి సమాచార కేంద్రాలుగా వీటిని తీసుకురావాలి.

ఆర్థిక భారం కారణంగా..

గ్రంథాలయాలకు ఇంటి పన్నులో ప్రతి రూపాయిలో ఎనిమిది పైసలు కేటాయిస్తున్నారు. ఈ విధానం కొన్నేళ్లుగా కొనసాగుతోంది. దీంతో విటికి నిధుల కేటాయింపు అరకొరగానే ఉంటుంది. విద్యలో ఐదుశాతం, ఇంటి పన్నులో 2 శాతం, ఎక్సైజ్ సుంకంలో 2 శాతం కేటాయించాలని 1975 లోనే గోపాల్ రావు కమిటీ సూచించింది. ఇంత వరకు కేటాయించలేదు. నిధుల లేమి కారణంగా గ్రంథాలయాల నిర్వహణ భారంగా కొనసాగుతోంది.

నాటి కళ ఏది..

ఒకప్పుడు నవలలు, ఇతర పుస్తకాల కోసం వరుస కట్టే యువకులు, మధ్య వయస్కులు, నేడు కనిపించడం లేదు. పుస్తక పఠనంపై ఆసక్తి తగ్గేందుకు చదివించే వ్యవస్థ సరిగా లేకపోవడమే కారణం అని చెప్పవచ్చు. పాఠశాల స్థాయి నుంచే పిల్లలను పఠనం వైపు మళ్లించకపోవడం, పుస్తకాలు చదవడం వల్ల కలిగే ప్రయోజనాలు యువతకు తెలపకపోవడంతో గ్రంథాలయాలకు ఆదరణ తగ్గిందని నిపుణులు చెబుతున్నారు.

పూర్తిస్థాయి గ్రంథాలయ ఛైర్మన్లు ఏరి?

గ్రంథాలయ ఛైర్మన్‌ను ఇప్పటి వరకు ప్రభుత్వం నియమించలేదు. కొన్ని నెలల క్రితం గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ల జాబితాను విడుదల చేసినా నియామకపు ఉత్తర్వులు ఇవ్వ లేదు. దీంతో వారు పూర్తి స్థాయిలో బాధ్యతలు స్వీకరించకుండానే ఉత్తర్వుల కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఫలితంగా గ్రంథాలయాల సమస్యలు తీరుతాయన్న పాఠకుల ఆశలు ఆవిరయ్యాయి.

నిధులు రావడం లేదు..



- బ్రహ్మయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి

పోటీ పరీక్షలకు సంబంధించి కొత్త పుస్తకాలు లేని మాట వాస్తవమే నూతనంగా ఏర్పాడిన జిల్లా కావున ప్రత్యేకంగా నిధులు రావడం లేదు. ఉమ్మడి జిల్లాలోనే ఈ గ్రంథాలయం కొనసాగుతోంది. అక్కడి నుంచి నిధులు రాగానే నూతన సిలబస్‌కు అనుగుణంగా పాఠ్యపుస్తకాలు తెప్పిస్తాం. ఈ నూతన భవనంలో మూత్రశాలలను గుత్తేదారు నిర్మించాలి. భవనానికి సంబంధించి బిల్లు రాలేదని నిర్మించకుండా వదిలేశాడు. దీనిని నిర్మించాలని కచ్చితంగా చెబుతాం.

మూత్రశాలలు, తాగునీరు ఏర్పాటు చేయాలి

- రాజేశ్వర్, యోగేశ్

మేం పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నాం. జిల్లా గ్రంథాలయనికి ప్రతి రోజు వస్తాం. రోజు 6 గంటలు చదువుకుంటాం. మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. బయటికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. కనీస మౌలిక వసతులు కల్పించాలి.



నూతన సిలబస్‌కు సంబంధించి పుస్తకాలు తేవాలి



- ప్రద్యున్నా

నేను రోజు జిల్లా గ్రంథాలయానికి చదువుకోవడానికి వస్తున్నా. పోటిపరీక్షలకు సన్నద్ధం అవుతున్నా. ఈ గ్రంథాలయంలో నూతన సిలబస్‌కు అనుగుణంగా పాఠ్యపుస్తకాలు అందుబాటులో లేవు. దీంతో చదువుకొడానికి ఇబ్బంది కలుగుతుంది. పాత పుస్తకాలు దర్శణమివ్వడంతో సొంత ఖర్చుతో కొన్ని పుస్తకాలు కొన్నా. ఇకనైనా అధికారులు స్పందించి నూతన పుస్తకాలు తెప్పించాలి.

'గిరి ఉత్సవాలు' నిర్వహణ ఆదివాసీ సంస్కృతికి కట్టిన పట్టం

ఎదులాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అధికారికంగా సెప్టెంబర్ 15 నుంచి 17 వరకు ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్న 'గిరి ఉత్సవాలు' ఆదివాసీల సంస్కృతికి పట్టం కట్టినట్లయిందని తోటి సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుడిమెత తిరుపతి పేర్కొన్నారు. సోమవారం స్థానిక పాత్రికేయ ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని గిరిపుత్రుల సాంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించడం వారికెంతో గర్వ కారణమన్నారు. ఈ ఉత్సవాలకు అధిక సంఖ్యలో గిరిజనులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐటీడీఏ డైరెక్టర్ మర్సకోల బాపూరావు, తోటీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తొడ్సం కైలాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తోటీ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుడిమెత తిరుపతి

మిస్టర్ ఐటం సీడీ ఆవిష్కరణ

ఎదులాపురం, న్యూస్‌టుడే: ఆదిలాబాద్ మండలం రామాయి గ్రామానికి చెందిన రమేష్ కిషన్‌గౌడ్ దర్శకత్వం వహించిన తొలి వాణిజ్య చిత్రం సీడీని సోమవారం స్థానిక పాత్రికేయ ప్రాంగణంలో తెలంగాణ గౌడ సంఘం ఆవిష్కరించింది. ఇది వరకే ఈ సినిమా హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో విడుదలైనప్పటికీ జిల్లా కేంద్రంలో మంగళవారం విడుదల చేస్తున్నారు. చిత్ర దర్శకుడు రమేష్ కిషన్‌గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా శాఖ సోమవారం వేర్వేరుగా విలేకరుల సమావేశాలు నిర్వఇఇంచారు. ఈ చిత్రంలో అమాయకుడైన కథానాయకుడు డ్రగ్స్ రాకెట్‌ను ఛేదించే ప్రధాన ఇతివృత్తంపై తీసిన చిత్రం కావడంతో పాటు ఆదిలాబాద్ వాసీ దర్శకత్వం వహించటం ఎంతో సంతోషకరమైన విషయమని గౌడ సంఘం నాయకులు పేర్కొన్నారు. గౌడ సంఘం నాయకులను చిత్ర దర్శకుడు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమాల్లో గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు డి.రామకృష్ణగౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు రంగు శరత్‌కుమార్‌గౌడ్, నాయకులు ఆర్.వేణు గోపాల్‌గౌడ్, ఎర్ర రాజెందర్‌గౌడ్, చిత్ర నటులు సంతోష్ పార్లవార్, అప్సర్, రాజలింగు, రాజేశ్ ఖత్రి, రహీం తదితరులు పాల్గొన్నారు.



మిస్టర్ ఐటం చిత్రం సీడీని విడుదల చేస్తున్న నాయకులు



ఇచ్చోడలో మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్

'విమోచనదినం అధికారికంగా నిర్వహించాలి'

ఇచ్చోడ, న్యూస్‌టుడే: తెలంగాణ విమోచన దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని భాజపా జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. సోమవారం ఆయన ఇచ్చోడలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా తెరాస ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రత్యేక రాష్ట్రం విషయంలో పార్లమెంటులో భాజపా ఎలా పోరాడిందో తెలంగాణ విమోచన దినం అధికారికంగా నిర్వహించే వరకు పోరాడుతామని తెలిపారు. రాష్ట్ర కేబినెట్ మంత్రులు సైతం ఈ విషయంలో శ్రద్ధవహించక పోతే ఉమ్మడి జిల్లాలో ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి అడెమానాజీ, జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మడి భీంరెడ్డి, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కొల్లూరి చంద్రశేఖర్, నియోజక వర్గ కన్వీనర్ మాధవ్ రావ్ ఆమ్టె, మండల అధ్యక్షుడు కదం బాబారావ్, ముకుందరావ్, ఎంపీటీసీ సభ్యుడు కె.సుభాష్, కేంద్రె నారాయణ పాల్గొన్నారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Junior Inter
STUDY PLAN
Physics
